క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్స్ కృష్ణ, అంబేద్కర్, నరసింహ, చంద్రశేఖర్, వంశీదర్ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఓయూ యూజీసీ డీన్ ప్రొ.మల్లేశం, బీసీ సెల్ డైరెక్టర్ ప్రొ.వెంకటేశ్వర్లు, ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ మంగు నాయక్, పొలిటికల్ సైన్స్ హెడ్ చంద్రు నాయక్, చీఫ్ వార్డెన్ శ్రీనివాస్ రావు, మైనార్టీ సెల్ డైరెక్టర్ అజిమున్నిసా, కొండా నాగేశ్వర్ రావు, ప్రొ.మేడి శ్రీనివాస్, విజయ్, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 1
హైదరాబాద్
గురువారం 06 ఏప్రిల్ 2023

హాస్పిటల్ నిర్మాణం కోసం దీక్ష



నవతెలంగాణ-ఓయూ

మాణికేశ్వరీనగర్‌లో హాస్పిటల్ నిర్మాణం కోసం బుధవారం నిరాహార దీక్ష చేపట్టారు. బస్తీవాసులు భోదాసు నరసింహ, టీడీపీ నాయకులు గండికోట గిరిబాబు, బీజేపీ నాయకులు అయ్యప్ప రెడ్డి, బీఆర్ఎస్ వార్డు మెంబర్ ఓర్సు శేకర్, నర్సింగ్ రావు, వరికుప్పల భూపాల్, కాంగ్రెస్ సీనియర్ లీడర్ ఆలకుంట లింగయ్య, కస్తూరి నాగరాజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గండికోట విజయ్ కుమార్, బస్తీ పెద్దలు ఏముల మల్లేష్, శ్రీనివాస్, కుమార్, ఇమ్రాన్, మురళీకృష్ణ, ప్రశాంత్, ప్రభాకర్, వెంకన్న, వేణు, నర్సింహ పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి

నవతెలంగాణ-బంజారాహిల్స్

బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఫిలింనగర్ చౌరస్తాలో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి. ఈ కార్యక్రమంలో రాజు, కుమార్, మొగల్, నరేందర్, ప్రసాద్, ప్రియాంక, నాగయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ : మాదిగ సేవా సంఘం దుర్గానగర్ జియాగూడలో



డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా నివాళర్పించారు. ఈ కార్యక్రమంలో జియాగూడ కార్పొరేటర్ బోయిని దర్శన్, అధ్యక్షులు జి.రాములు, ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రమోహన్, ఉపాధ్యక్షులు జి.కిషన్, టి.వెంకటేష్, బి.రాజు, కోశాధికారి మన్యం, ఆర్గనైజర్ సెక్రెటరీ కేఆర్ శ్రీనివాస్, సహకోశాధికారి మొగులయ్య దాసు, జి.లక్ష్మయ్య, డి.నరసింహ, రవి పాల్గొన్నారు.

ఓయూ : ఎస్సీ/ఎస్టీ సెల్ ఉస్మానియా యూనివర్సిటీ సంయుక్తంగా బీసీ సెల్, మైనార్టీ సెల్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రీసెర్చ్



సెంటర్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ 116వ జయంతి, మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ జయంతి సెనేట్ హాల్, అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓయూ వీసీ ప్రొ. రవీందర్, ప్రొ.జి.మల్లేశం, డీన్ డెవలప్మెంట్ అండ్ యూజీసీ ఎఫైర్స్, ప్రొ.బి. మంగు, ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు, బీసీ సెల్ డైరెక్టర్ డాక్టర్ సైదా అజీమ్ ఉనిషా, అంబేద్కర్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ కొండా నాగేశ్వర్, వివిధ డైరెక్టర్లు, ప్రిన్సిపాల్స్, డీన్స్, అధ్యాపకులు రీసర్చ్ స్కాలర్స్, నాన్ టీచింగ్ స్టాఫ్, స్టూడెంట్స్ పూలమాలలతో నివాళ్లర్పించారు. ఈ



కార్యక్రమంలో ప్రొ.అర్జున్ రావు, ప్రొ.గోపాల్ నాయక్, ప్రొ.రాజేంద్ర నాయక్, ప్రొ.అంజయ్య, డాక్టర్ కొర్రెముల శ్రీనివాస్, మేడి శ్రీనివాస్, ప్రొ.శ్రీనివాస్, డాక్టర్ అక్తర్ పాల్గొన్నారు.

సుల్తాన్‌బజార్ : చుడీ బజారులోని అరుంధతి సేవా మండలి ప్రధాన కార్యాలయంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అరుంధతి సేవా మండలి అధ్యక్షులు మిద్దె కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎం.ధర్మేందర్, ఉపాధ్యక్షులు డి.వెంకటేష్, గోపాల్, కోశాధికారి కె.దేవేందర్, జాయింట్ సెక్రెటరీ ఓ కిషోర్, ఆర్గనైజర్ సెక్రెటరీ



శ్రీను, నాని, ఎడ్యుకేషన్ కృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ డి.నాగేశ్వరావు, ఎస్.కుమార్, విజీ.పురుషోత్తం, మేఘరాజ్, నరేందర్,



రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

బంజారాహిల్స్ : బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతిని పురస్కరించుకుని బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ నరేందర్, జూబ్లీహిల్స్ కార్పొరేటర్ కాటూరి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి హాజరై ఫిలింనగర్ మహనీయుల విగ్రహం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఓయూ : బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఓయూలో మాదిగ స్టూడెంట్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్ర



మంలో నాయకులు రేపలి క్రాంతి, జినకా శేఖర్, నవీన్, నాగయ్య లక్ష్మణ్, సురేష్ మధు, మొక్కల సాయి, నాయకులు పాల్గొన్నారు.

ఓయూ : బాబు జగ్జీవన్ రామ్ జయంతిని అడ్డగుట్ట డివిజన్‌లోని ఆజాద్ చంద్రశేఖర్ నగర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు జె.దశరథ్, సభ అధ్యక్షులు ఐలమ్మ, నాయకులు సుజాత, (కుల వివక్ష పోరాట కమిటీ) హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ బాబు, దళిత సంఘాల నాయకులు కొండ య్య అర్జున్, వెంకటమ్మ హరి, ప్రేమలత, వెంకటేష్ పాల్గొన్నారు.

ముషీరాబాద్ : బాబు జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు కొనియాడారు. బుధవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను హరి నగర్, ముషీ



రాబాద్ డివిజన్ పార్సిగుట్ట చౌరస్తాలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు టి.సోమసుందరం ఆధ్వర్యంలో బోలక్ పూర్ డివిజన్ అధ్యక్షులు వై.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇందిరానగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

హిమాయత్‌నగర్ : అణగారిన ప్రజలకు సామాజిక న్యాయం సాధించిపెట్టిన విశిష్ట రాజకీయ నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ కార్యదర్శి



పుల్లూరి వెంకట రాజేశ్వరరావు కొనియాడారు. బాబు జజ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా బుధవారం బషీర్ బాగ్ చౌరస్తాలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి వెంకట రాజేశ్వరరావుతో పాటు పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.



బంజారాహిల్స్ : బాబు జగ్జీవన్ రామ్ 115 వ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ డివిజన్లో ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్, ఫిల్మ్ నగర్ చౌరస్తాలో ఉన్న డాక్టర్ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ కార్పొరేటర్ నర్సింగరావు, దయ్యాల దాసు, రమేష్, మహేష్, గంగపతి, జగన్, చెన్నకేశవులు, హనీఫ్, రహీం, మారమ్మ, పద్మ, రమణమ్మ, భాగ్య, షాహెద, బీమమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

హిమాయత్‌నగర్ : దేశ పాలన, పరిపాలనలో దళితులు



భాగస్వాములు కావాలన్న డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ కలను బాబు జగ్జీవన్ రామ్ నెరవేర్చడని ఆమ్ ఆద్మీ తెలంగాణ కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ దిడ్డి సుధాకర్ గుర్తు చేశారు. బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా బుధవారం బషీర్ బాగ్ చౌరస్తాలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి దిడ్డి సుధాకర్, శోభన్ బాబు భూక్యా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆప్ నేతలు పరీక్షను రాజ్, దర్శనం రమేష్, వికాస్ రెడ్డి, గణేష్, తేజ, తదితరులు పాల్గొన్నారు.

సుల్తాన్‌బజార్ : డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి



వేడుకల్లో పాల్గొన్న హోం మంత్రి మహమూద్ అలీ. బీఆర్ఎస్ నాయకులు ఆర్‌వీ.మహేందర్ కుమార్, గడ్డం శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్ : : మాదిగ బంధు మిత్ర సంఘం ఆధ్వర్యంలో బుధవారం చుడి బజార్ లోని బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుడిబజార్ హరిజన సేవక మండలి ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర ర్, సీఐటీయూ హైదరబాద్ సౌత్ జిల్లా నాయకులు పి.నాగేశ్వర్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మాదిగ బంధు మిత్ర సంఘం అధ్యక్షులు అర్.సుమన్, స్థానిక సంఘాల నాయకులు, కార్యకర్తలు వెంకటేష్, జనార్ధన్, వేణు, కిషోర్ పాల్గొన్నారు.

అంబర్‌పేట హైదరాబాద్ : డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను భారత రాష్ట్ర యూనియన్ హైదరా జిల్లా అధ్యక్షులు పోలె నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్ర



మంలో స్వచ్ఛ కార్మికుల సంఘం అంబర్ పేట నియోజకవర్గం అధ్యక్షులు నిమ్మల యాదగిరి, వీధి వ్యాపారుల సంఘం అధ్యక్షులు నల్గొండ నరేందర్, ఆటో యూనియన్ జనరల్ సెక్రెటరీ రామకృష్ణ, యూనివర్సిటీ ఆటో యూనియన్ నాయకులు మీసాల శంకర్, కుమార్, రామస్వామి, కాక పాల్గొన్నారు.

అంబర్‌పేట : బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని అంబర్ పేట డివిజన్ పరిధిలోని పటేల్ నగర్ చౌరస్తాలో పార్టీ సీనియర్





నాయకులు ఆమనూరి సతీష్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

బీసీల అభివృద్ధికి రూ.2 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య
- కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-అడిక్‌మెట్

బీసీల విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజికాభివృద్ధికి రెండు లక్ష కోట్ల బడ్జెట్ కేటాయించాలి అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బుధవారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బీసీల అభివృద్ధికి బడ్జెట్ కేటాయించకుండా అన్యాయం చేస్తుందన్నారు. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ రూ.45 లక్షలా 90వేల కోట్లు కేటాయిస్తే బీసీలకు రూ.2వేల కోట్లు కేటాయిస్తే ఏ మూలకు సరిపోతుందని ప్రశ్నించారు. మండల కమిషన్ సిఫార్సుల ప్రకారం కేంద్ర ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయడం ప్రారంభించి 30 ఏండ్లు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు స్కాలర్ షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కీంలు ప్రారంభించడం లేదన్నారు. కనీసం రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్కీములకు 60 శాతం మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ సహా తెలంగాణ, కర్నాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలు చేస్తుందనీ, వీరికి మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వడం లేదన్నారు. రాజ్యాంగంలోని ప్రొవిజన్స్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే విద్యార్థుల స్కాలర్ షిప్ - హాస్టల్ పథకాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి గ్రాంటు ఇవ్వాలని నిర్దేశిస్తుందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. బీసీ విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, హాస్టల్ భవనాల నిర్మాణానికి గ్రాంటులు, విద్యార్థులు చదువుకోవడానికి ప్రోత్సాహం ఇస్తామని బడ్జెటు కూడా పెంచుతామని మంత్రి హామీనిచ్చారని తెలిపారు. ఈ చర్చల్లో బీసీ సంఘం నాయకులు గుజ్జ కృష్ణ, భూపేష్ సాగర్, వేముల రామకృష్ణ, కె.రాము, భాషయ్య, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ముందు కుప్పి గంతులు మానుకోండి



నవతెలంగాణ-ఓయూ

స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే లీకేజీల పర్వానికి బీజేపీ కుట్రలకు తెరతీసిందనీ, బీఆర్ఎస్‌ను, సీఎం కేసీఆర్‌ను ఎదుర్కొనే దమ్ములేక విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని నగర మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి అన్నారు. గూండా రాజకీయాలు కేంద్రం కనుసన్నల్లో జరుగుతున్నాయన్నారు. మొన్న బండి సంజయ్ కుట్రలు బట్టబయలయ్యాయని చెప్పారు. తార్నాక చౌరస్తాలో పార్టీ శ్రేణులతో కలిసి బండి సంజయ్, బీజేపీ దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ, పదో తరగతి ప్రశ్నపత్రాల లీకేజీల విషయంలో నిందితులకు బీజేపీ పెద్దలతో సంబంధాలు ఉన్నట్టు చిత్రాలు తేటతెల్లం చేస్తున్నాయన్నారు. వాట్సప్‌లో ప్రచారం చేసిన ప్రశాంత్‌తో బండి సంజయ్ పలుమార్లు ఫోన్‌లో మాట్లాడినట్టు అనుమానాలు బలపడుతున్నాయని తెలిపారు. తెలంగాణపై కేంద్రం కక్ష సాధింపు చర్యలకు దిగడంలో భాగంగానే ప్రజల్లో అలజడులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు దిగజారుడు రాజకీయాలకు కుట్రలు పన్నుతున్నారనీ, అందుకు నిరుద్యోగులు, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు న్నారు. సీఎం కేసీఆర్ వద్ద మీ పప్పులు ఉడకవని, హనుమంతుని ముందు కుప్పిగంతులు ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. బండి సంజయ్‌పై చట్ట పరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఆయనపై అనర్హత వేటు వేయాలనీ, ఈ ప్రాంతం నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. తల్లిదండ్రులు ఎవరూ ఆందోళనకు గురికావొద్దనీ, నిరుద్యోగులు, విద్యార్థులకు బీఆర్ఎస్ అన్ని విధాలా అండగా నిలుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఎర్ర నాగరాజు, కాజా పాషా, అబ్దుల్ ముజీబ్, యాకుబ్ షరీఫ్, నాచారం, బలరాం, వరికుప్పల శ్యామ్, గాయత్రి, పద్మ, మన్నెమ్మ, నాను నాయక్, జిల్లా బాబు, దళావత్ దుర్గా, శరత్ చంద్ర పాల్గొన్నారు.

సామాజిక పరివర్తన కోసం పని చేయాలి

- మాజీ రాజ్యసభ సభ్యులు ఆనంద్ బాస్కర్



నవతెలంగాణ-ముషీరాబాద్

సామాజిక పరివర్తన కోసం నిరంతరం పని చేయడమే సామాజిక రాజకీయ కార్యకర్త తడ్క కల్పనకు నిజమైన నివాళి అని మాజీ రాజ్యసభ సభ్యులు రాపోల్ ఆనంద్ భాస్కర్ అన్నారు. సామాజిక కార్యకర్త తడ్క కల్పన జయంతిని పురస్కరించుకుని కల్పన ఫౌండేషన్ ఆధ్వర్యంలో దళిత బహుజన ఫ్రంట్‌కు కల్పన మెమోరియల్ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా రాపోల్ ఆనంద్ బాస్కర్ మాట్లాడుతూ పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వ విధా నాల్లో మార్పునకు కల్పన కృషి చేశారని చెప్పారు. తనకు తాను రాటు దేలి రాజకీయ నాయకురాలుగా పరివర్తన చెందినట్టు తెలిపారు. రెండు దశాబ్దాలుగా దేశ వ్యాప్తంగా తడ్క కల్పన సామాజిక కార్య కర్తగా రాజ్యాంగ హక్కుల అమలు కోసం జీవితాంతం పని చేసినట్టు పేర్కొన్నారు. కల్పన చేనేత స్వరాజ్య వేదికను ఏర్పాటు చేసి చేనేత కార్మికుల హక్కుల కోసం పాటుపడ్డారన్నారు. డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ దళితుల హక్కుల పోరాటంలో కల్పన మమేకమైనట్టు తెలిపారు. కల్పన భౌతికంగా మనకు దూరమైనా ఆమె ఆశయమైన రాజ్యాధికారంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు భాగస్వామ్యాన్ని సాధించడమే కల్పనకు నిజమైన నివాళి అన్నారు. ప్రముఖ రాజకీయ నాయకురాలు ఇందిరా శోభన్ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల కోసం కల్పన చేసిన కృషి చిరస్థాయిగా నిలువాలన్నారు. ఎస్సీ, ఎస్టీల నియోజకవర్గాల్లో కాంగ్రెస్ తరపున సర్వే చేసినట్టు తెలిపారు. కల్పనను గుర్తు చేసుకుంటూ స్త్రీల అభ్యున్నతికి కల్పనతో అనుబంధాన్ని పంచుకుంటూ కన్నీరు కార్చారు. కల్పన చేసిన పోరాటాన్ని పౌండేషన్ ముందుకు తీసుకపోవాలన్నారు. కల్పన పౌండేషన్ చైర్మన్ చారులత మాట్లాడుతూ కల్పన జీవితమంతా పోరాటమే అని గుర్తు చేశారు. పదో తరగతిలో 50 మంది టాపర్లకు అవార్డులను ఇవ్వనున్నామని ప్రకటించారు. క్యాన్సర్ పై ప్రజలకు అవగహన కల్పిస్తున్నామని చెప్పారు. అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందకట్ల స్వామి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందించేందుకు కల్పన పౌండేషన్ కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్పన ఫౌండేషన్ కార్యదర్శి డాక్టర్ తడ్క యాదగిరి, చేనేత సంఘం నాయకులు డాక్టర్ చిక్క దేవదాస్, డాక్టర్ అంబేద్కర్ కళశాల వైస్ ప్రిన్సిపాల్ వేంకటేశ్వర్లు, డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు పులి కల్పన, దాసరి స్వామి, దుబాషి సంజీవ్, వేణు, అంబేద్కర్ సంఘం ఓయూ అధ్యక్షుడు దివాకర్ పూలే, లెక్చరర్ జానకి రాంరెడ్డి, శ్రీ కళ, ఉపాధ్యాయులు నర్సిరెడ్డి, ప్రీతిలత, లెక్చరర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

దళితున్ని ఒక్కరోజైనా సీఎం సీట్లో కూర్చోబెట్టాలి



- ప్రజా యుద్ధనౌక గద్దర్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

దళితున్ని ఒక్కరోజైనా సీఎం సీట్లో కూర్చోబెట్టాలని ప్రజా యుద్ధ నౌక గద్దర్ డిమాండ్ చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. బుధవారం బషీర్‌బాగ్‌లోని మాజీ ఉప ప్రధానమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జయంతి ఉత్సవాల వర్కింగ్ చైర్మన్లు మేడి పాపయ్య, జంగ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు దళిత సంఘాల నాయకులు, మేధావులు హాజరై జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పిస్తూ వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దళితులు కలిసికట్టుగా ఉంటూ రాజ్యాధికార సాధన దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశ పాలన, పరిపాలనలో దళితులు భాగస్వాములు కావాలన్న డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ కలను జగ్జీవన్ రామ్ నెరవేర్చడన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ అసాధారణమైన ధైర్యం, చిత్తశుద్ధి ఉన్న వ్యక్తి, శక్తివంతమైన రాజకీయ నాయకుడని తెలిపారు. అణగారిన వర్గాల రక్షణ, సమానత్వం, సాధికారత సాధించి తెచ్చిపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రజలకు సరసమైన ధరకు ఆహారం అందుబాటులో ఉండేలా ప్రజా పంపిణీ వ్యవస్థను ఏర్పాటు చేశాడని పేర్కొన్నారు. దేశంలో విప్లవాత్మక మార్పులకు మార్గదర్శకుడైన అభివృద్ధి దూత అని కొనియాడారు. అణగారిన ప్రజలకు సామజిక న్యాయం సాధించి పెట్టిన విశిష్ట రాజకీయ నాయకుడనీ, అంటరాని వారికి హక్కులు, సమానత్వం సాధించడానికి తన జీవితాన్ని అంకితం చేశారని గుర్తు చేశారు. అణగారిన వర్గాల అద్భుతమైన ప్రతినిధిగా, సంఘ సంస్కర్తగా ఆయన దేశానికి చేసిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు జి.చెన్నయ్య, రాజలింగం, హనుమంతు, నర్సయ్య, దిలీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలి



- ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ డిమాండ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం న్యూఢిల్లీలో జరిగిన కార్మిక కర్షక సంఘర్ష్ ర్యాలీలో సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ నుంచి 300 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యూఢిల్లీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు జె.కుమార్ స్వామి, ఎం.వెంకటేష్ మాట్లాడారు. కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 8 గంటల పనిదినాన్ని రక్షించాలనీ, కాంట్రాక్టు వ్యవస్థని రద్దు చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలనీ, పెరుగుతున్న గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు, నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలన్నారు. బీజేపీ ప్రభుత్వం ఇప్పటికైనా ఆదానీ, అంబానీలకు ఊడిగం చేయడం ఆపాలన్నారు. లేని పక్షంలో కార్మికులు, కర్షకులు బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ బేరర్స్ కె.అజయ్ బాబు, వి.కామేష్ బాబు, సి.మల్లేష్, డీఎల్.మోహన్, జి.రాములు, టి.మహేందర్, పి.శ్రీనివాస్, ఎస్.శ్యామలీల, నగర నాయకులు ఎస్.సుజాత, ఇ.నరసింహ, పుల్లారావు, టి.యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-అడిక్‌మెట్/ముషీరాబాద్



పదో తరగతి పేపర్ లీక్ వ్యవహారంలో ఎంపీ బండి సంజయ్ పాత్ర ఉందనీ, వెంటనే వారి లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ డిమాండ్ చేశారు. బుధవారం ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. బీఆర్ఎస్‌తో పోటీపడలేక బీజేపీ నాయకులు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజీలో ఎంపీ బండి సంజయ్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కి సంబంధం ఉందనీ, వారి కనుసన్నల్లోనే పేపర్ లీక్ జరిగిందని తేటతెల్లమైందన్నారు. మహారాష్ట్రలో బీఆర్ఎస్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకపోతున్నారన్నారు. రాజకీయంగా కేసీఆర్‌ను ఎదుర్కోలేకనే బీజేపీ కుట్రలకు పాల్పడుతోందన్నారు. బీజేపీ చిల్లర పనులను తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. ఎంపీగా బండి సంజయ్ లోక్‌సభ సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని స్పీకర్‌ను కోరారు. బండి సంజయ్‌పై పీడీ యాక్ట్ పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యువ నాయకులు జైసింహ, డివిజన్ల అధ్యక్షులు రాకేష్ కుమార్, వల్లాల శ్యామ్ యాదవ్, బల్ల శ్రీనివాస్ రెడ్డి, ఆర్.మొజేస్, నర్సింగ్ ప్రసాద్, వై.శీను, శ్రీధర్ రెడ్డి, సాయి చాణిక్య, రమేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

- ఎమ్మెల్యే రఘునందన్‌రావు వ్యాఖ్యలను ఖండించిన సిటీ పోలీస్ అధికారుల సంఘం

నవతెలంగాణ-సిటీబ్యూరో



బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టు నేపథ్యంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు డీజీపీ అంజనీకుమార్ యాదవ్‌పై చేసిన వ్యాఖ్యలను సిటీ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు నల్లా శంకర్‌రెడ్డి ఖండించారు. బుధవారం వారు మాట్లాడుతూ బీహార్ రాజ్యాంగాన్ని డీజీపీ అమలు చేస్తున్నారని రఘునందన్ అనడాన్ని తప్పుబట్టారు. గౌరవ ప్రదమైన చట్టసభలో సభ్యుడిగా ఉండి, అభ్యంతరమైన భాష వాడడం హేయమన్నారు. డీజీపీపై దారుణ పదజాలం ఉపయోగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టు నిబంధనల విషయంలో కోర్టును ఆశ్రయించవచ్చన్నారు. కానీ, ఆటవిక భాషను ఉపయోగించి అత్యున్నత పదవిలో ఉన్న డీజీపీని అవమానకర, అభ్యంతరకర రీతిలో దూషించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోలీసుల మనోధైర్యాన్ని, మనోభావాలను దెబ్బతీసే ఇలాంటి చర్యలు మానుకోవాలన్నారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం చట్టసభ సభ్యుడిగా ఉండి, పోలీసు వ్యవస్థ, ఉన్నతాధికారులపై వ్యక్తిగత, అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినందుకు తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే మాధవరం



నవతెలంగాణ - కూకట్‌పల్లి

బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా మూసాపేట్ డివిజన్ గూడ్స్ షెడ్ రోడ్డులో గురజాల రమేష్ ఆధ్వర్యంలో, నిర్వహించిన వేడుకల్లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, బాలాజీనగర్, బాలానగర్ కార్పొరేటర్లు శిరీష బాబురావు, ఆవుల రవీందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బాబురావు, సీనియర్ నాయకులు కర్క పెంటయ్య, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, జిల్లా గోపాల్, నపారి చంద్రశేఖర్, కర్క రవీందర్, ప్రభాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై వేస్తున్న బోరును అడ్డుకున్న అధికారులు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రంగారెడ్డి నగర్ డివిజన్ నెహ్రూనగర్ (దావూద్ బస్తీ)లో ఓ వీధిలో నజీముద్దీన్ అనే వ్యక్తి బుధవారం ఏకంగా రోడ్డుపైనే బోర్ వేస్తున్నాడు. దట్టమైన దుమ్ము ధూళి వ్యాప్తి చెందడంతో ఈ విషయమై స్థానికులు అభ్యంతరం తెలపడంతోపాటు ఆందోళన చేశారు. కుత్బుల్లాపూర్ మండల తహసీల్దార్ సంజీవరావుకు సమాచారాన్ని అందజేశారు. జగద్గిరిగుట్ట పోలీసులకు తెలిపారు. దీంతో ఆ ప్రాంతానికి చేరుకుని బోర్ పనులు ఆపవలసిందిగా ఇంటి యజమానికి ఆదేశించారు. దీంతో వెంటనే ఆపేశారు. ఇకముందు రోడ్డుపై వేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



రాజకీయ లబ్దికోసం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడొద్దు

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ - కూకట్‌పల్లి

తమ రాజకీయ లబ్ది కోసం బీజేపీ నాయకులు చివరకు విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడ్డానికి కూడా వెనుకాడటంలేదని కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు మండిపడ్డారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి 10వ తరగతి పరీక్ష పత్రాలు లీకేజీపై అసహనం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్ష పేపర్ లీకేజీ విషయంలో బీజేపీ కార్యకర్త బూర ప్రశాంత్ ఫోటోలు తీసి, వాటిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కి వాట్సాప్ పెట్టడం ఎంతవరకు సమంజసం అని, అసలు ఇటువంటి కుట్రలు, కుతంత్రాలతో విద్యార్థుల భవిష్యత్తు అస్తవ్యస్తం చేయడం తల్లిదండ్రులకు ఆందోళన కలిగించి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలన్న దీని వెనకాల ఉద్దేశం ప్రత్యక్షంగా బయటపడిందని అన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడితే తెలంగాణ ప్రజలు ఉపేక్షించరని, బండి సంజయ్‌కి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.



నేటి బాలలే రేపటి పౌరులని, దేశానికి వెన్నుముక అన్న నానుడి కూడా మరిచిపోయి చివరకు వీరి రాజకీయ లబ్ది కోసం పిల్లలను పావులుగా వాడుకోవడం నిజంగా క్షమించలేని నేరమని తెలిపారు. ఇటువంటి చర్యలకు పాల్పడితే ఎంతటి వారైనా సరే ఉపేక్షించకూడదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మీడియా సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమా వేశంలో కార్పొరేటర్లు పండాల సతీష్ గౌడ్, అవుల రవీందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

భావితరాలకు నేటి విద్యార్థులే దిక్సూచి

- కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

భావితరాలకు నేటి విద్యార్థులే దిక్సూచి అని, విద్యార్థులు చిన్ననాటి నుంచి పట్టుదలతో చదివితే తప్పక ఉన్నతులుగా ఎదుగుతారని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని సంజయ్‌పురి కాలనీలో గల వైష్ణవి టెక్నో స్కూల్ 11వ వార్షికోత్సవ వేడుకలు విద్యార్థినీ విద్యార్థుల కేరింతల నడుమ ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయనతోపాటు స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్, మేడ్చల్ జిల్లా ట్రస్మ అధ్యక్షులు కె.రామేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు బిర్రు ఆంజనేయులు, ప్రముఖ సైక్రియార్టిస్ట్ సుధీర్ సంద్రా, బలగం సినిమా దర్శకులు వేణు, పాఠశాల చైర్మెన్ సి.హెచ్.నర్సింహులుగౌడ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వైజ్ఞానిక ప్రదర్శనతోపాటు క్విజ్, వ్యాసరచన, చదువులో, సాంస్కృతిక ప్రదర్శనలో, క్రీడల్లో, అటెండెన్స్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోలను ప్రశంసాపత్రాలను అందజేశారు. అదేవిధంగా గత సంవత్సరం పదవ తరగతిలో జీపీఏ 10/10 సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అనుభవజ్ఞులైన



అధ్యాపకులచే నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్న యజమాన్యాన్ని అభినందించారు. విద్యతోనే సమాజంలో విద్యార్థులు విలువలతో కూడిన జీవన విధానంతో ఎదుగుతారన్నారు. చదువు ఎంత ముఖ్యమో సంస్కారము అంతే ముఖ్యమన్నారు. అనంతరం ప్రముఖ సైక్రియార్టిస్ట్ సుధీర్‌సంద్రా మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్‌లో ఎదగడానికి పలు సూచనలు, సలహాలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కరస్పాండెంట్స్ పి.శివయ్య, రావుల వరప్రసాద్, దయాకర్, గడ్డమీది బాలరాజ్‌గౌడ్, పాఠశాల ప్రిన్సిపల్ శిల్ప, పాఠశాల ఇన్‌చార్జి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే వివేకానంద



నవతెలంగాణ-దుండిగల్

కుతుబుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాల్టీ బౌరంపేట్ సింహపురి కాలనీ పరిధిలో 19వ వార్డ్ పార్క్ అభివృద్ధి, డ్రైనేజీ సమస్యపై కాలనీవాసులు ట్వీట్ చేయగా స్పందించిన మంత్రి కేటీఆర్ ఆదేశించడంతో ఎమ్మెల్యే కె.పి వివేకానంద, దుండిగల్ కమిషనర్ సత్యనారాయణతో కలిసి ప్రజల సమస్యాత్మక డ్రైనేజ్, పార్కు అభివృద్ధిని పరిశీలించారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి తక్షణమే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అధికారులు చర్యలు చేపట్టి పరిష్కరించడంతో అరగంటలో స్పందించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ పనితీరు పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 100 ఎకరాల వెంచర్ కావడం, సరైన డ్రైనేజీ ఔట్ లెట్ లేకపోవడంతో మురుగునీరు కొంత పార్క్‌లో, పక్కనే ఉన్న ప్రైవేట్ స్థలంలో ఆగడంతో తక్షణమే స్థానిక కమిషనర్‌కు ఆదేశాలిచ్చి మురుగు నీటిని ట్యాంకర్ల ద్వారా వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోని అదేవిధంగా పార్క్ పక్కనే ఉన్న ప్రైవేట్ స్థలం యజమానితో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కరించగలిగామని, మంత్రి కేటీఆర్ సహకారంతో అవసరమైన నిధులు ప్రత్యేకంగా మంజూరు చేయించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే కాలనీవాసులకు హామీ ఇచ్చారు. అతి త్వరలోనే వివేకానంద పార్క్‌లో లైట్లు, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కాలనీవాసులకు మాటిచ్చారు. అనంతరం అరగంటలో స్పందించిన ఎమ్మెల్యేకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నర్సారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ మాధవి, సీనియర్ నాయకులు మురళి యాదవ్, కొలన్ శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, కాలనీవాసులు, దేవేందర్‌రెడ్డి, దశరథ్, సందీప్‌రావు, ఆంజనేయులు, రవీందర్‌రెడ్డి, మనివర్ధన్, వినోద్, అనిల్, కిషోర్, అరవింద్, రోహిత్, శ్యామ్, బాలిరెడ్డి, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం భవనం కోసం వినతి



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో విశ్వబ్రాహ్మణ సంఘం కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని కోరుతూ సంఘం అధ్యక్షుడు విష్ణుచారి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని బుధవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో మాజీ ఉపసర్పంచ్ మర్రి నర్సింహారెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సత్యనారాయణ, కౌన్సిలర్ స్వామి యాదవ్, కోఆప్షన్ సభ్యుడు నవీన్ రెడ్డి, మోహన్ రెడ్డి సంఘం ప్రధాన కార్యదర్శి సురేష్‌చారి, సభ్యులు ప్రతాప్ చారి, సత్యనారాయణచారి, శ్రీధర్‌చారి, పద్మాచారి, వెంకటేష్ చారి తదతరులు ఉన్నారు.

సైబర్ మోసాలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్‌లో సైబర్ మోసాలకు పాల్పడుతున్న ఓ ఘరానా ముఠా పట్టుబడింది. అక్రమ డబ్బు సంపాదన ధ్యేయంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఫేక్ కాల్ సెంటర్ నడుపుతూ సైబర్ మోసాలకు పాల్పడుతున్న 13 మందిని పేట్‌బషీరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆస్ట్రేలియా సిటిజన్స్ డేటాను ఆన్‌లైన్లో కనుక్కొని వారి ఫోన్లకు ఫోన్ చేసి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు. పక్కా సమాచారంతో ఫేక్ కాల్ సెంటర్ పై మేడ్చల్ ఎస్ఓటీ, పేట్‌బషీరాబాద్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఎస్ఓటి పోలీసులు అదుపులోకి తీసుకున్న 13 మంది నిందితులను పేట్‌బషీరాబాద్ పోలీసులకు అప్పగించారు. కేసులు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. మేడ్చల్ జోన్ డీసీపీ సందీప్‌రావు, అమెజాన్ ప్రైమ్, సబ్స్క్రిప్షన్స్, ఇంటర్నెట్ స్పీడ్ సమస్య అంటూ పంపించే



మెసేజ్‌లు ద్వారా మోసాలకు పాల్పడుతున్నారని వారి వద్ద నుండి 13 డెస్క్‌టాప్ మానిటర్స్, 14 సీపీయూలు, 13 హెడ్ ఫోన్లో, ఒక హార్డ్ డిస్క్, ఒక ఫ్రెండ్ డ్రైవ్, 8 సిమ్ కార్డులు 18 మొబైల్ ఫోన్లు స్వాధీనపరుచుకున్నామన్నారు. ప్రధాన నిర్వాహకుడు ప్రమోద్ రెడ్డితో పాటు మొత్తం 13 మందిని అదుపులోకి తీసుకున్నమని, మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లుగా తెలిపారు.

ఉచిత వైద్య శిబిరాలు పేదలకు వరం

లయన్స్ క్లబ్ ప్రతినిధులు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఉచిత వైద్య శిబిరాలు పేద ప్రజలకు వరమని లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ (నార్త్) ప్రతినిధులు అన్నారు. బుధవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మగ్దుమ్‌నగర్ భగత్‌సింగ్ మార్గ్‌లో గల శ్రీసాయి విద్యానికేతన్ హైస్కూల్లో లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ (నార్త్) ఆధ్వర్యంలో మల్లారెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ (సూరారం) వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ (నార్త్) ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా సామాజిక సేవా కార్యక్రమాలతోపాటు వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. వివిధ భాగాలకు చెందిన ఎనిమిది మంది సాధారణ, ఎముకల, దంత వైద్యనిపుణులచే పాఠశాల విద్యార్థులతోపాటు, వారి తల్లిదండ్రులకు సుమారుగా 350 మంది వరకు వైద్య పరీక్షలు చేశారు. అనంతరం మల్లారెడ్డి ఆస్పత్రి సిబ్బంది



పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్(నార్త్) డిస్ట్రిక్ట్ చైర్మెన్ లయన్ చల్లా శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు లయన్ బి.శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు లయన్ వినోద్ కుమార్ జాదవ్, ప్రధాన కార్యదర్శి, పాఠశాల కరస్పాండెంట్ లయన్ బిర్రు ఆంజనేయులు, ప్రిన్సిపల్ బిర్రు శోభారాణి, ఉపాధ్యాయులు ప్రశాంతి, కృష్ణవేణి, మల్లారెడ్డి హాస్పిటల్ ఇన్‌చార్జ్ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.15 లక్షలు చెక్కు అందజేత



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

ప్రమాదవశాత్తు మరణించిన భవన నిర్మాణ కార్మికుడు శంకర్ భక్తు కుటుంబానికి బుధవారం గాంధీ ఆసుపత్రిలో రూ.15లక్షల చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, హరినాథ్, మండల నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఎం సహాయం నిధి పేదలకు వరం

బీఆర్ఎస్ యువ నాయకుడు అత్వెల్లి సందీప్‌గౌడ్

నవతెలంగాణ-మేడ్చల్

సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిదని మేడ్చల్ మున్సిపాల్టీ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు అత్వెల్లి సందీప్ గౌడ్ అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 17వ వార్డుకు చెందిన మొహమ్మద్ ఫరీన్‌కు మంజూరైన రూ.28వేలు, మల్లేష్ రూ.25వేలు, జయమ్మకు రూ.30వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సందీప్ గౌడ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి, ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని



తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చెర్మెన్ రమేష్, కౌన్సిలర్ స్వామి యాదవ్, బీఆర్ఎస్ నాయకులు మధుకర్ యాదవ్, 17వ వార్డు అధ్యక్షుడు నాచారం మహేష్ యాదవ్, సాయి కమల్, మైనారిటీ అధ్యక్షుడు లాయక్ అలీ, ఆటో యూనియన్ నాయకులు ఎర్ర విజయ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగపరచుకోవాలి



- వడ్డేపల్లి రాజేశ్వరరావు

నవతెలంగాణ - కూకట్‌పల్లి

పేద ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకోవాలని టీటీడీ బోర్డు అడ్వైజరీ కమిటీ సభ్యులు బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం ఉదయం 9గం నుండి కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ఏవీబీపురంలో కేబికే హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకోవాలన్నారు. ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకొవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు నాయనేని సూర్యప్రకాశరావు, అద్వానీ సూర్యారావు, శ్రీనివాసగౌడ్, కట్ట శంకర్‌రెడ్డి, సంతోష్, విశాల్, భాస్కర్, కృష్ణప్రియ, కల్పన, సాయికుమార్, ఈశ్వర్, అరవింద్ నాయుడు, అక్కినపల్లి సాయి, నరేందర్ రెడ్డి, వినయ్, నాగరాజు మరియు పెద్ద ఎత్తున కూకట్‌పల్లి బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మజ్దూర్ కిసాన్ సంఘర్ష మద్దతుగా నిరసన ర్యాలీ

నవతెలంగాణ-బేగంపేట్

ఢిల్లీలో జరుగుతున్న మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీకి మద్దతుగా హమాలీ కార్మికులతో రాణిగంజ్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సనత్ నగర్ జోన్ సీఐటీయూ కన్వీనర్ మల్లేష్, హమాలీ నాయకులు కుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్పొరేట్ మతోన్మాద అనుకూల విధానాలను, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వెంటనే విరమించుకోవాలని, మోడీ ప్రభుత్వ కార్పొరేట్ సంస్థల అనుకూల విధానాల వలన కార్మికులు రైతులు ప్రజల ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి అన్నారు. దేశంలో ఒకవైపు పేదరికం, నిరుద్యోగం, అధిక ధరలు తీవ్ర సమస్యలుగా ప్రజలను పట్టిపీడిస్తున్నాయన్నారు. మోడీ ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోకపోతే కార్మికవర్గం సరైన గుణపాఠం చెపుతుందన్నారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్‌పై కేంద్ర ఎక్సైజ్ సుంకం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుమార్, అర్జున్, శ్రీను, మల్లేష్ అంజయ్య, వెంకటేశ్వరరెడ్డి, భూషణం, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పోరాడిన మహనీయుడు

ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

నవతెలంగాణ-కాప్రా

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పోరాడిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి కొనియాడారు. కుషాయిగూడ అరుంధతి వెల్ఫేర్ అసోసియేషన్, అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కుషాయిగూడ బస్ స్టాండ్‌లో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 115వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ముందుగా కుషాయిగూడ మార్కెట్ పక్కన ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉప్పల్ మండల తహశీల్దార్ గౌతమ్ కుమార్, చర్లపల్లి మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్పాల్ రెడ్డి, సారా అనిల్ ముదిరాజ్, పాండాల శివ కుమార్‌గౌడ్, చల్ల ప్రభాకర్, రహమాన్, శివకుమార్, కిట్టు, అరుంధతి అంబేద్కర్ సంఘాల నాయకులు సత్యనారాయణ, వెంకటేష్, చంద్రమౌళి, దినేష్, మహిళలు పాల్గొన్నారు.

'బాబు జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకం'





నవతెలంగాణ-జవహర్‌నగర్

బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తి దాయకం అని, కుల రహిత సమాజం, దళితుల అభివృద్ధికి బాబూ జగ్జీవన్‌రామ్ చేసిన సేవలు ఆదర్శనీయమని మేయర్ మేకల కావ్య అన్నారు. బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ మేకల కావ్య అధ్యక్షతన జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ కావ్య మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తితో దేశం ఎదుర్కొంటున్న అనేక రుగ్మతులపై పోరాటం చేయలన్నారు. జగ్జీవన్ రామ్ డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణలో సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారన్నారు. మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మండల సురేందర్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ లోని అంబేద్కర్ చౌరస్తాలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్. కమిషనర్ రామలింగం, కార్పొరేటర్లు, కోఆప్షన్‌సభ్యులు, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ నాయకులు శ్రీకాంత్ యాదవ్, పరుశురామ్, వెంకటేశ్వర్లు, పద్మారావు, రాజుయాదవ్, వినయ్, మహనీయుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్

నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని భరత్ ఫంక్షన్ హాల్‌లో మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, డివిజన్ అధ్యక్షుడు మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ నాయకత్వంలో 8 ఏండ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, తద్వారా రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేయాలనీ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.



కేసీఆర్ ఆత్మీయ సమ్మేళనాన్ని స్వయంగా ఎమ్మెల్యే చదివి వినిపించారు. ఆత్మీయ సమ్మేళనంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్, మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు గుండారపు శ్రీనివాస్ రెడ్డి, కొత్త రామారావు, సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు 0, రహమాన్, బాలరాజు,సతీష్, కరుణాకర్, నవీన్ ,జైపాల్ ,రమేష్ , సత్యనారాయణ, మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహ, సుఖేందర్ రెడ్డి, శ్రీనివాస్, రమేష్, రామకృష్ణ, మహిళలు భాగ్యమ్మ, కృష్ణవేణి ,అలివేలు ,కొమురమ్మ, భూలక్ష్మి, సుబ్బలక్ష్మి, అండాలు, లక్ష్మి, పర్వీన్, జ్యోతి,నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పార్టీ శ్రేణులు, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సాహిత్య అకాడమి చైర్మెన్‌తో కౌన్సిల్ సభ్యుల భేటీ

నవతెలంగాణ-హైదరాబాద్

తెలుగు సాహిత్య ప్రముఖుల శత జయంతి ఉత్సవాల నిర్వహణ, తెలుగు భాషకు సంబంధించిన జాతీయ సెమినార్లలో కేంద్ర సాహిత్య అకాడమి తెలుగు విభాగం భాగస్వామ్యం కావాలని తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మెన్ జూలూరు గౌరీ శంకర్ కోరారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి జానపద సాహిత్యంపై తొలి పి.హెచ్.డి. చేసిన ఆచార్య బిరుదురాజు రామరాజు శత జయంతి ఉత్సవాల సందర్భంగా రెండు రోజుల జాతీయ సెమినార్‌ను నిర్వహించతలపెట్టామని, అందులో భాగస్వాములు కావాలని కేంద్ర సాహిత్య అకాడమి జనరల్ కౌన్సిల్‌ను కోరారు. కేంద్ర సాహిత్య అకాడమి జనరల్ కౌన్సిల్ సభ్యులు బుధవారం రాష్ట్ర సాహిత్య అకాడమి చైర్మెన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో చేయబోయే సాహిత్య కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. తెలుగు సాహిత్యాన్ని ఈ తరం వారి దగ్గరకు తీసుకుపోయేందుకు ప్రణాళికలు తయారు చేయాల న్నారు. ఇందుకు కేంద్ర సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్ సభ్యులు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కేంద్ర సాహిత్యకాడమీ జనరల్ కౌన్సిల్ నూతన కార్యవర్గం తెలుగు సలహా మండలి కన్వీనర్ ప్రొఫెసర్ సి.మణాళిని, జనరల్ కౌన్సిల్ సభ్యులు ఆచార్య ఎస్వి సత్యనారాయణ, ప్రసేన్ మందలపర్తి కిషోర్‌లను తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మెన్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాహిత్య అకాడమి కార్యదర్శి ఎన్. బాలాచారి పాల్గొన్నారు.



వరుస పేపరు లీకులపై సమగ్ర విచారణ చేపట్టాలి

ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు బ్యాగారి వెంకటేష్

నవతెలంగాణ-కాప్రా



తెలంగాణ రాష్ట్రంలో వరుస పదవ తరగతి పేపర్లు బయటకు రావడంపై తక్షణమే సమగ్రమైన విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు బ్యాగారి వెంకటేష్ మాట్లడుతూ రాష్ట్రంలో వరుసగ పేపర్ లీకుల ఘటనలు జరుగుతున్న ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి కనీసం స్పందించలేదని, విద్యార్థులకు భరోసా ఇచ్చేలాగా ప్రభుత్వం స్పందించాలని అన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీపై కూడా ప్రభుత్వం ప్రకటనలు నిరుద్యోగులకు భరోసా ఇచ్చేలాగా లేవని, ఈ ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్రమైన న్యాయ విచారణ జరిపించాలని, గ్రూప్-1, ఇతర పరీక్షలు వాయిదా, రద్దు వల్లన నష్టపోయిన విద్యార్థులకు నెలకు 20,000/- రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గత 5 యేండ్ల నుండి ఫీజు రీయంబర్స్‌మెంట్స్, స్కాలర్ షిప్స్ 5వేల కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని ప్రభుత్వం విడుదల చేయాలని, వాటిని విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. విద్యారంగం పట్ల ప్రభుత్వం మరింత కేంద్రీకరణ పెట్టాలని అన్నారు. కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజులు లక్షల రూపాయల పెంచుతున్నారని, వాటిని ప్రభుత్వం నియంత్రించేందుకు చట్టం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది.

ప్రజా సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టుల ఐక్యత అవశ్యం

నవతెలంగాణ-కాప్రా

ప్రజా సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టుల ఐక్యత ఆవశ్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ నిర్విరామంగా పోరాటం చేస్తుందని భారత కమ్యూనిస్టు పార్టీ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ.దామోదర్ రెడ్డి తెలిపారు. సీపీఐ ఉప్పల్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఈసీఐఎల్‌లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో సీపీఐ ఉప్పల్ మండల సహాయ కార్యదర్శి కె.ధర్మేంద్ర అధ్యక్షతన నిర్వహించారు. జీ.దామోదర్ రెడ్డి మాట్లా డుతూ ఈనెల 9వ తేదీన హైదరాబాద్ నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఉభయ కమ్యూనిస్టు పార్టీలు సీపీఐ, సీపీఐ(ఎం) పార్టీల ఆధ్వర్యం లో సంయుక్తంగా ప్రజా సమస్యల పరిష్కారానికి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమ్మేళనానికి రాష్ట్ర, జాతీయ సమితి ప్రధాన నేతలు హాజరుకానున్నారు. సమావేశానికి మండల, జిల్లా, రాష్ట్రస్థాయి నాయకు లంతా ఈ సమ్మేళనంలో పాల్గొననున్నారని వారు అన్నారు. సమావేశంలో మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.శంకర్ రావు, సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి పి.రామ్ నారాయణ, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు టి.సత్య ప్రసాద్, సీపీఐ ఉప్పల్ మండల కార్యవర్గ సభ్యులు జీ.లక్ష్మీనారాయణ, నర్సింహా, బొడ్డుపల్లి కృష్ణ, సాంబశివరావు, సుగుణ, భిక్షపతి, నర్సింగ్‌రావు, మిరియాల సాయిలు, కృపాకర్, సాయిలు, పాల్గొన్నారు.

IN THE COURT OF THE I-ADDL DISTRICT JUDGE AT BHONGIR IA NO 244 OF 2022 IN OS NO 14 OF 2019

BETWEEN:

M/S Rangalaxmi Estates Private limited, Rep by its Director, Gokul Narne, S/o Col. Ranga Rao Narne(Retd.), Aged about 47 years, Occ: Business, R/o 86 Gunrock Enclave, Secunderabad - 500 009. ...**PETITIONER/PLAINTIFF**

AND

KandadiNarsi Reddy (died) per Lrs & others ...**RESPONDENTS/DEFENDANTS**

RESPONDENT NO 6/PROPOSED DEFENDANT NO 6

6. Smt S Mounika, w/o Raji Reddy, Aged about 50 years, occ: Housewife, R/o Medipally, Peerzadiguda, Uppal

The above named Petitioner/Plaintiff has filed IA No 244/2022 to bring legal representatives of Defendants No 1 on record. You are Respondent No 6/proposed Defendant No 6 in the IA and you are hereby directed to appear before the Hon'ble I Addl District Judge at Bhongir on 21-04-2023 at 10:30 am either in person or through an Advocate failing which the matter will be decided in accordance with Law.

BY ORDER OF THE COURT

V V L Sujatha - Advocate
Ph: 9440412044

Date: 05-04-2023
Place: Hyderabad

IN THE COURT OF THE HON'BLE VII SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT: AT HYDERABAD O.S.No. 3 OF 2014

Between:
Mohd. Khaleelur Rahman ....Plaintiff

AND

Ahmad Bin Tayyab Bajaber died as per LRs, Sara Begum and 2 others

To
1) Sara Begum W/o. Late Ahmad Bin Tayyab Bajaber Age : 55 Years, Occ: Housewife,
2) Abdul Bin Ahmed S/o. Late Ahmad Bin Tayyab Bajaber Age about 40 Years, Occ: Not Known,
3) Fahad Bin Ahmed S/o. Late Ahmad Bin Tayyab Bajaber Age about 38 Years, Occ: Not Known
All R/o. H.No. 22-7-270/14/A/A, Nizambagh, Diwandevdi, Hyderabad. ....Defendant No. 2 to 4.

Whereas the Plaintiff has instituted a suit against you for mandatory injunction on property bearing No. 22-7-270/14/A/A, Nizambagh, Diwandevdi, Hyderabad. You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on **19''' day of April, 2023** at 10:30 O'Clock in the forenoon to answer the claim, and further you are hereby directed to file within 30 days of service of this Summon a Written Statement of your defence and to produce on the said day all documents In your possession or power upon which you base your defence.
Take notice that in default of your appearance and to file your Written Statement within 30 days the suit will be heard and determined in your absence.

Mohammed Shujaullah Khan,
Advocate
Counsel for Plaintiff

IN THE COURT OF THE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT HYDERABAD O.S.No. 3349 of 2022

Between:
Canara Bank, I S Sadan Branch, Hyderabad .....Plaintiff

And

Smt Marepally Saroja .....Defendant

To
Smt. Marepally Saroja W/o M. Anjaiah, aged about 55 years, Occ: Business, R/o 16-1-427/1, Reddy Basthi, Saidabad, Hyderabad-500059. PH NO: 6304543382.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Rs.3,34,207/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the **21st April, 2023,** at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//

N. Venugopala Rao
Advocate
1-2-234/2/1, Plot No.2/P, Road No: 4, S.R.L Colony, Kothapet. Hyderabad.

OFFICE OF THE RECOVERY OFFICER - I/II DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 1)
3rd Floor, Triveni Complex Abids, Hyderabad - 500001
DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/213/2022 **28-03-2023**

BANK OF INDIA
Versus
SRI GOGURI PADMA REDDY SRI

To
(CD 1) SRI GOGURI PADMA REDDY SRI G RAJA REDDY, S/O SRI G. RAJA REDDY, AGED MAJOR, OCC: BUSINESS, H.NO. 1-30-372, PLOT NO.76, PADMAVATHI NAGAR, KANAJIGUDA, SECUNDERABAD-500016 Hyderabad,-0
(CD 2) SRI RUDROJU MAHESH S/O R.LAXMINARAYANA, AGED MAJOR, OCC: BUSINESS, R/O H.NO. 8-2-377, KATTARAMPUR, NEAR BRUNDAVAN GARDENS, KARIMNAGAR-505001

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 1)** in **OA/209/2021** an amount of **Rs 10465340 (Rupees One Crore Four Lakh Sixty Five Thousands Three Hun dred Forty Only)** along with pendentellite and future interest @ 8.80% Simple Interest Yearly w.e.f. **29/09/2021** till realization and costs of **Rs.200310 (Rupees Two Lakh Three Hundred Ten Only)** has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **24/04/2023** at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate/execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: **28/03/2023**

Recovery Officer
DEBT RECOVERY TRIBUNAL HYDERABAD (DRT-1)

LOST OF DOCUMENT

I, **Dasabohina Deepthi** D/O Dasabohina Sathish Kumar R/O 3-5-568/A, Vittalvadi, Narayanaguda, Hyd, T.S.- 500029. I have lost my **Passport No. P7379494** DOI : 27-01-2017 Expiry: 26-01-2027. While House shifting from Narayanguda to Himayath nagar. Please return them back if found anyone. Please Contact My Phone No : **9347655803**

IN THE COURT OF THE XXI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD O.S. No. 1358 of 2020

Between:-
Union Bank of India [A Govt. of India undertaking]
[Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr. Manager(Law) &Authorized Officer, ...Plaintiff

And

Sri. Praveen Kumar Bhatotra ...Defendant

To
Sri.Praveen Kumar Bhatotra, S/o. Bhatotra Durga Bai, Aged about 36 Years, Occ:Business, R/o.H.No.9-152, Lenin Nagar, Meerpet, Saroor Nagar, Hydera bad-500094.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.3,81,798-49ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 28-04-2023.

In case of your failure to attend before the Court on 28-04-2023 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

//BY ORDER OF THE COURT//

T.Bhagya Raju
& Associate
Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

IN THE COURT OF THE XXI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD O.S. No. 2663 of 2020

Between:-
Union Bank of India [A Govt. of India undertaking]
[Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law) & Authorized Officer, ...Plaintiff

And

Sri.M.Ramesh, ...Defendant

To
Sri.M.Ramesh, S/o.Not Known to Plaintiff, Aged about 59 years, Occ: Business, R/o. H.No.2-2-285-502, HMT Satavahana Colony, Road No.2, Bhagya Nagar Colony, Kukatpally, Hyderabad-500078.
&H.No.1-98-2-2B, Sai Kesava Enclave, 305 Madhapur, Near Image Hospital, Hyderabad-500081.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.4,04,831-33ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 13-04-2023.

In case of your failure to attend before the Court on 13-04-2023 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

//BY ORDER OF THE COURT//

T.Bhagya Raju
& Associate
Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

IN THE COURT OF THE VIII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD O.S. No. 95 of 2022

Between:-
Union Bank of India [A Govt. of India undertaking]
[Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law) & Authorized Officer, ...Plaintiff

And

Sri.S.Sammaiah, ...Defendant

To
Sri.S.Sammaiah, S/o. S.Yadagiri, Aged about 42 Years, Occ:Business, R/o. Phase-2, Aparna Palmgrove, Near HSN 297, Hyderabad-500014.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.3,77,919-73ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 11-04-2023.

In case of your failure to attend before the Court on 11-04-2023 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

//BY ORDER OF THE COURT//

T.Bhagya Raju
& Associate
Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE, C.C.C., AT: HYDERABAD. I.A. NO. 300 OF 2023 IN O.S No. 893 OF 2023

Between:
Smt. Surekha, W/o Naveen Singh, Age 32 Years, Occ: Housewife, R/o H No. 13-2-268/A/7, Shivlal Nagar, Mangalhat, Hyd-500006. ... Petitioner /Plaintiff

And

Balweer Singh alias Bablu, S/o Bharath Singh, Aged about 40 Years, Occ: Business, R/o H No. 13-2-267/A/5, Shivlal Nagar, Mangalhat, Hyderabad -500006. ... Respondent/ Defendant

NOTICE

To,
Balweer Singh alias Bablu, S/o Bharath Singh, Aged about 40 Years, Occ: Business, R/o H No. 13-2-267/A/5, Shivlal Nagar, Mangalhat, Hyd-006. ... Defendant

Take notice that the above named Petitioner / Plaintiff had filed above said Suit OS No.893 of 2023 for Perpectual Injunction seeking for restraining you and your henchmen etc., from interfering with her peaceful possession and enjoyment of the Petition Schedule Property. The Petitioner had filed present application IA NO. 300 of 2023 in OS NO. 893 of 2023 Under Order 39 Rules 1 & 2 R/W Section 151 of CPC seeking the Hon'ble Court to grant exparte temporary/ad-interim injunction restraining you and your henchmen etc., from interfering with the Petitioner's peaceful possession and enjoyment of Petition Schedule Property till disposal of the main Suit Said IA NO. 300 of 2023 in OS No. 893 of 2023 is posted to 17.04.2023 for your appearance. Therefore, you are hereby noticed /wanted to appear to Show Cause of against the Application either in person or through an advocate duly instructed with your defense if any at 10.30 a.m., on the said date i.e., on **17.04.2023** before the Hon'ble above said Court at Hyderabad failing which the Petition will be heard and determined exparte.

PETITION SCHEDULE PROPERTY

All that the house bearing Municipal No. 13-2-268/A/7, admeasuring 67.00 Sq.Yds or 56.02. Sq.Mts, situated at SHIVLAL NAGAR, MANGALHAT, Hyd, T.S. & bounded by: **North** : Neighbors House **South** : Road, **East** : H No. 13-2-268/A/6 **West** : H No. 13-2-268/A/8

// BY ORDER OF THE COURT //

LAKSHMI KANTH
Advocate for the Petitioner / Plaintiff
No.12, # 16-2-702/2/C, Balaji House Complex, Behind Cherma's, Malakpet, Hyd, T.S. – 500 036.
Mobile # 09391008913.

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD O.S. No. 1452 of 2022

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager (Law) & Authorized Officer, ...Plaintiff

And

Gulammahmood Khan, ...Defendant

To
Gulammahmood Khan, S/o. Gulam ghose Khan, Aged about 33 Years, Occ:Business, R/o.H.No.19-3-263/A/60/2, Newachireaddy Nagar, Hyderabad-500064.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.1,81,878-10ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 27-04-2023.

In case of your failure to attend before the Court on 27-04-2023 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

//BY ORDER OF THE COURT//

T.Bhagya Raju
& Associate
Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

IN THE COURT OF THE HON'BLE II ADDL.SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT:MALKAJGIRI I.A.NO. 8 OF 2022 IN O.S.NO. 301 OF 2022 AND ALSO IN THE MAIN SUIT OS.NO.301 OF 2022

BETWEEN:
SMT. T. KIRANMAI ...PETITIONER/PLAINTIFF

AND

SRI K.PRAVEEN KUMAR REDDY&OTHERS ....RESPONDENTS/DEFENDANTS

To,
1) SRI K.PRAVEEN KUMAR REDDY, S/O. VISHNU VARDHAN REDDY, AGED ABOUT 42 YEARS, OCC: BUSINESS, R/O. H.NO. 4-12-14/15, BHAGYALATHA B D COLNY, VANASTHALIPURAM, R.R.DISTRICT. 2) SRI. D.JAIHIND S/O.LAXMAIAH, AGED ABOUT:64 YEARS, OCC: RETIRED, R/O.H.NO. 18-7- 599/52, UPPUGUDA, HYDERABAD. 3) SRI. DURUSOJU YELLA CHARY, S/O.RAGHAVA CHARY, AGED ABOUT.51 YEARS, OCC:LABOUR, R/O. H.NO.5-45/5, GANDHINAGAR, PARVATHAPUR VILLAGE, GHATKESAR MANDAL, R.R. DISTRICT. 4) SRI. KALAKATLA ALFRED, S/O. NUKARAJU, AGED ABOUT: 76 YEARS, OCC: RETIRED, R/O.H.NO.30-151/7, VINAYAKA NAGAR COLONY, R.K.PURAM, SECUNNDRABAD 5) SRI. SAMBA BALAJI RAO, S/O. DURGA RAO, AGED ABOUT: 32YEARS,OCC:BUSINESS, R/O.H.NO.3-19, HANUMAN NAGAR, OPP. KALA NIKETHAN ROAD, DILSUKHNAGAR, HYDERABAD. 6) SRI. K.NARESH, S/O.K. RAJENDRA,AGED ABOUT:37YRS, OCC: BUSINESS, R/O. H.NO. 2-4-254/B, CIB QUARTERS, NEHRU NAGAR, KACHIGUDA, HIMAYATH NAGAR, HYDERABAD. 7) SMT. AFSHAN JABEEN, W/O.FAREED KHAN, AGED ABOUT: 51 YEARS, OCC: HOUSE WIFE, R/O. FLAT NO. 1/3, MANI OM COMPLEX,NEW NALLAKNTA,HYDERABAD. 9) SRI.M.RAMULU, S/O. CHANDRAIAH, AGED ABOUT:69YEARS, OCC: RAILWAY EMPLOYEE, R/O.H.NO. 163/2, CHILKALGUDA,SECUNDRABAD. 10) SRI. KORA VENKATAIAH, S/O.KISTAIAH, AGE ABOUT: 71 YEARS, OCC :RETIRD, R/O.TYPE B/12, MARKET NORTH LALAGUDA,SECUNDRABAD. 11) SRI. DUBBAKA ANJANEYALU, S/O.MALLAIAH, AGED ABOUT 42 YRS, OCC : AGRICULTURE,R/O. 2-18/1, PARVATHAPUR VILL., MEDI PALLY MANDAL, MEDCHAL-MALKAJGIRI DIST.
...RESPONDENT NOS.1 TO 7 AND 9 TO 11 / DEFENDANT NOS.1 TO 7 AND 9 TO 11

Please take notice that the Petitioner/Plaintiff filed the above Petition andsuit i.e.I.A.No. 8 OF 2022 in O.S.NO. 301 of 2022 filed U/O 39 Rule 1 and 2 of C.P.C. Os.No.301 of 2022 for Perpetual Injunction on the file of Hon'ble II Addl.Senior Civil Judge,Medchal-Malkajgiri District: At:Malkajgiri against above mentioned RESPONDENT NOS.1 TO 7 AND 9 TO 11 / DEFENDANT NOS.1 TO 7 AND 9 TO 11 intheabove said suit. The said I.A.No. 8 of 2022 and OS.No.301 of 2022 is posted on27-04-2023 for your appearance. Therefore you should be present in person or through Advocate on the aforesaid date at 10:30 A.M. otherwise you will be set exparte onthesaid day and the same will be decided on merits.

By Order of the Court.

V.SRINIVAS
Y.BHASKER
ADVOCATES
Res:H.No.8-2-268/C/10, Road No.3, Arora Colony, Advocates Banjara Hills, Hyderabad-34 Ph.no. 9848996008

LOST OF DOCUMENT

I, Mallela Dakshesh S/O Mallela Ravi Kiran R/O 3-5-568/A, Vittalvadi, Narayanaguda, Hyd, T.S.-500029. I have lost my **Passport No. P7472335** DOI : 01-02-2017 Expiry: 31-01-2022. While House shifting from Narayanguda to Himayath nagar. Please return them back if found anyone. Please Contact My Phone No : **7671824689**

IN THE COURT OF THE MOTOR VEHICLE ACCIDENTS CLAIMS TRIBUNAL CUM- XXV ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD. MV.O.P. NO. 3028 OF 2021

Between:
Smt Ragi Srinivas .....Petitioner

AND

P. Samuel Simon and (2) others .....Respondents

NOTICE

To
1. P. SAMUEL SIMON, S/o P.G. Samuel, aged about 43 years, Occu: Owner, of Car bearing No.AP-09CF-9977. resident of H.No.1-7-1002/23/1, Ramnagar X Roads, Ramnagar, Hyderabad.
2. P.SANJAY KUMAR, S/o PSG Swamy, aged about 43 years, Occu: Driver, resident of Plot No.56, Chilkanagar, Uppal (Post & Mandal), Ranga Reddy (Dist.)

Please take notice that the above petitioner has filed a Original Petition for Compensation Under Sec.166 Of The Motor Vehicles Act, 1988, being O.P. No.3028/2021, on the file of Hon'ble XXV Addl. Chief Judge, City Civil Court, Hyderabad. The above matter stands posted to **13-04-2023** at 10:30 a.m., for your appearance and counter, if any. Therefore, you are hereby directed to appear before the Hon'ble Court on the above said date and time either in person or through Advocate, failing which, the matter will be decided according to law.

(BY ORDER OF THE COURT)

M/s. Y.SRINIVASA CHARY
M. Surya Prakash Rao
Y. Surya Theja
ADVOCATES
16-2-835/A/I0, Near Masjid Quadaria, SAIDADAD. HYDERABAD - 59.
Ph : 24063635. 24064773
(M) 9246530130 (C) 9948091919

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, R.R. DISTRICT AT IBRAHIMPATNAM I.A. No. 998 of 2022 In O.S. No. 225 OF 2022

Between:
N. Muralidhar Rao .....Petitioner/Plaintiff

AND

Lingam Ashok and others .....Respondents/Defendants

To,
1. Gorla Narendra Reddy, S/o. Sri G. Surya Narayana Reddy. Aged about 38 years, Occ. - Business, R/o. H.No. 8-4-33/73, F2, Plot No. 73, Srinivasa Residency, R.R. Nagar, Old Bowenpally, Secunderabad.
2. Yamasani Srinadh, S/o. Sri Ranganayakulu, Aged about 42 years, Occ. - Business, R/o. Flat No.54, Marigold, L & T Serene County, Telecom Nagar, Gachibowli, Hyderabad.
3. M/s. MNR Infra, Rep. by its Managing Partner, ME Reddy Narender Reddy, S/o. Gopal Reddy, Aged about 49 years, Occ. Business, R/o. flat No. 502, Chowdary Residency, Green Hills Colony, Hyderabad.
4. Kesagani Pranathi, W/o. Sri Kesagani Srinivas, Aged about 42 years, Occ. - Housewife, R/o. H.No. 25-61/1/A, Thalla Basthi, Maisamma Temple, East Anand Bagh, Malkajgiri, Medchal Malkajgiri District.

Please take notice that my client, Sri N. Muralidhar Rao, has filed an application for impleading you in O.S. No. 225 of 2022 on the file of the Hon'ble Principal Senior Civil Judge, at Ibrahimpatnam and the said petition stands posted to 13-04-2023 for your appearance.
Kindly present yourself before the above court on 13-04-2023 at 10:30 A.M., either personally or through your advocate, failing which the matter will be heard and disposed off as per law.

// BY THE ORDER OF THE COURT //

Sd/-
S. PRASHANTH KUMAR,
T. ANITHA REDDY
Advocates
Room No.24 to 26, 1st Floor, Shri Rama Towers, Tilak Road, Abids, Hyderabad - 500 001.

రాష్ట్ర వ్యాప్తంగా వ్యాస రచన పోటీలు, కవిసమ్మేళనాలు

నవతెలంగాణ-హైదరాబాద్

రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ నామకరణం, 125 అడుగుల అంబేద్కర్ మహా విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వ్యాస రచన పోటీలు, కవిసమ్మేళనాలు నిర్వహించాలని తెలంగాణా సాహిత్య అకాడమీ, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ నిర్ణయించాయి. ఈ నెల 12 వ తేదీన కవి సమ్మేళనాలు, 13న వ్యాస రచన పోటీలు జరుగుతాయని తెలంగాణా సాహిత్య అకాడమీ ఛైర్మెన్ జూలూరి గౌరీ శంకర్, తెలంగాణా రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మెన్ ఆయాచితం శ్రీధర్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ కవి సమ్మేళనాలు, వ్యాస రచన పోటీలలో పాల్గొన దలిచిన వారు ఆయా జిల్లా, కేంద్ర గ్రంథాలయాలను సంప్రదించాలని కోరారు.

'ఆస్తి పన్ను చెల్లించి 5 శాతం రాయితీ పొందండి'



నవతెలంగాణ-బడంగ్‌పేట్

బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్ పల్లి మున్సిపల్ ప్రజలు ఈ నెల 30వ తేదీలోపు 2023-24 సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను చెల్లించి 5 శాతం రాయితీ పొందాలని కమిషనర్‌లు కృష్ణ మోహన్ రెడ్డి, వసంతలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30 లోపు వివిధ రకాల ఆస్తి పన్ను చెల్లించి 5శాతం రాయితీ తీసుకొని మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు.

పేపర్ లీకేజీలో బీజేపీ నేతల హస్తం

- ప్రభుత్వాన్ని బద్నాం చేసే కుట్ర
- విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో ఆటలు
- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



నవతెలంగాణ -ఎల్బీనగర్

తెలంగాణలో పేపర్ లీక్ కుంభకోణాల వెనుక బీజేపీ నేతల హస్తం ఉందని ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి ఆరోపించారు. బుధవారం ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 10వ తరగతి హిందీ పరీక్ష ప్రారంభమైన తర్వాత గంటన్నరకు వాట్సప్ గ్రూపుల్లో వైరల్ చేసిన నిందితుడు బీజేపీ అధ్యక్షుడి సన్నిహితుడని తెలిపారు. రాష్ట్రాన్ని అస్థిరపరచే కుట్రలో భాగంగా బీజేపీ రాక్షస క్రీడని మొదలు పెట్టిందన్నారు. అందులో భాగమే మొన్న టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ, నిన్న విద్యార్థుల క్వశ్చన్ పేపర్ లీక్ అని అన్నారు. రైతులను ఆగం చేద్దామనుకున్నారు కుదరలేదు.. ఉద్యోగులను ఆగం చేద్దామను కున్నారు కుదరలేదు.. రాష్ట్రాన్ని ఆర్థికంగా ఆగం చేద్దామను కున్నారు కుదరలేదు.. ఎమ్మెల్యేలను కొందామను కున్నారు కుదరలేదు.. కేసులు పెట్టి లొంగ తీసుకుందామ నుకున్నారు కుదర లేదు.. ఆఖరికి విద్యార్థులను నిరుద్యోగులను పేపర్ లీకేజీలతో వారి జీవితంతో ఆడుకోవాలని ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. నాలుగు ఓట్ల కోసం రెండు సీట్ల కోసం ఇదంతా చేయడం బీజేపీ నిరంకుశత్వానికి పరాకాష్ట అన్నారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ విషయంలో కూడా బండి సంజయ్ హస్తం ఉందని ఆరోపించారు. పేపర్ లీకులలో బయటపడిన వారంతా బీజేపీ కార్యకర్తలు అవ్వ డం చూస్తే ఖచ్చితంగా తెలంగాణలో ప్రభుత్వాన్ని బద్నాం చేసేలా కమలం పార్టీ నేతలు కుట్రలు పన్నారని అన్నారు.

గుజరాత్‌లో ఇప్పటివరకు 13 సార్లు పేపర్ లీకులు జరిగా యని.. ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రి అయ్యాక పరీక్ష పేపర్లో కూడా లీక్ అవుతూనే ఉన్నాయన్నారు. అలాగే అస్సాంలో 2020లో ఎస్సై పరీక్ష పత్రం లీక్ అయిందని.. కర్ణా టకలో యడ్యూరప్ప ముఖ్యమంత్రిగా ఉండగా అసిస్టెంట్ ఉద్యోగా లతో సహా అనేక పేపర్లు లీక్ అయ్యాయన్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం స్కాములు చేసిందని ఆరోపించిన బీజేపీ.. నేడు ఆ పార్టీ అనేక స్కాములతో పాటు పేపర్ లీకేజీ వ్యవహారంలో పూర్తిగా కాంగ్రెస్ ను మించిపోయింది అన్నారు .కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు బీజేపీ మాయలో పడి వారికోసం పనిచేస్తూ వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ముద్రబోయిన శ్రీనివాసరావు, కొప్పుల విఠల్ రెడ్డి, సామ తిరుమల రెడ్డి, జిట్టా రాజశేఖర్ రెడ్డి, భవాని ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

సంఘ సంస్కర్తగా జగ్జీవన్ రామ్ విశేష సేవలు

- జలమండలి ఎండీ దాన కిశోర్
- జలమండలి కార్యాలయంలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలిలో భారత స్వాతంత్ర్య సమర యోధుడు, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని బుధ వారం ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ వేడుకలకు ఎండీ దాన కిశోర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎండీ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా, రాజకీయవేత్తగా ఆయన దేశానికి విశేష సేవలందించారని కొనియాడారు. అణగారిన వర్గాలు, కార్మికులకు హక్కులు కల్పించడంలో ఆయన ఎంతో కృషి చేశారన్నారు. మనం సైతం ఎంతో మంది మహానుభావులను స్ఫూర్తిగా తీసుకుని వారి ఆశయ సాధన కోసం పని చేయాలని పేర్కొన్నారు. అనంతరం ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ యూనియన్ నాయకులు జలమండలి ప్రధాన కార్యాలయం నుంచి ఎల్బీ స్టేడియం వద్దనున్న జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు చేపట్టిన ర్యాలీని ఎండీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జలమం డలి ఈఎన్‌సీ ఆపరేషన్స్ -1 డైరెక్టర్ అజ్మీరా కృష్ణ, ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ బాబు, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, ఆపరేషన్స్ -2 డైరెక్టర్ స్వామి, కార్యక్రమం కోఆర్డినేటర్, సీజీఎం విజయ రావు, సీజీఎంలు వినోద్ భార్గవ, అమరేందర్ రెడ్డి, ప్రభు, జీఎంలు, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ తెలం గాణ ప్రెసిడెంట్ రాంబాబు యాదవ్, అసోసియేట్ ప్రెసిడెం ట్ రాజిరెడ్డి, జలమండలి ఎస్సీ ఎస్టీ, బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ యూనియన్ల నాయకులు, ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

శారీరక ధృఢత్వానికి వ్యాయామశాలలు ఉపయోగపడతాయి

- ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి
- చిల్కానగర్‌లో ఓపెన్ జిమ్ ప్రారంభం



నవతెలంగాణ-హైదరాబాద్

శారీరక దృఢత్వానికి వ్యాయామశాలలు ఎంతో ఉపయోగపడతాయని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి అన్నారు బుధవారం చిల్కానగర్ డివిజన్‌లోని బ్యాంక్ కాలనీలో బతు కమ్మ పార్కులో రూ. 18 లక్షలతో నూతనంగా నిర్మించబో తున్న బహిరంగ వ్యాయామశాలకుకార్పొరేటర్ బన్నాల గీత తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ ఇటు బీరప్ప గడ్డకు కాలనీలకు మధ్యలో కేంద్రంగా ఉన్న బ్యాంక్ కాలనీలోని బతుకమ్మ పార్కులో జిమ్ ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక ప్రజలకు ఉపయో గపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో గౌతమ్



కుమార్, బద్దం భాస్కర్ రెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, బజార్ జగన్,ఎదుల కొండల్ రెడ్డి, గడ్డం రవికుమార్, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, గరిక సుధాకర్, అబ్బో భాయ్, అశోక్ చారి,రామానుజన్, అలిబిలి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే కార్పొరేటర్

చిల్కానగర్ డివిజన్‌ను దశలవారీగా అభివృద్ధి చేస్తా మని ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. బుధవారం చిల్కానగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లు అధికారితో కలిసి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. చిల్కా నగర్, ఉప్పల్ ప్రధాన రహదారిలోని శ్రీనగర్ కాలనీ, కావేరి నగర్ వద్ద కల్వర్టు నిర్మాణ పనులు పూర్తయిన సందర్భంగా, శ్రీనివాస్ హైట్స్ నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు నూతన సీవరేజ్ పైప్‌లైన్ పనులు పూర్తి అయిన సందర్భంగా రోడ్డు నిర్మాణపనులను అధికారులతో కలిసి పర్యవేక్షించారు. సీఆర్ఎంపీ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని వారు అన్నారు. పనులు జాప్యం చేస్తే, నాణ్యత పాటించకుంటే కాంట్రా క్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిం చారు. చిల్కానగర్ డివిజన్‌లో దాదాపు అన్ని కల్వర్టు ల పనులు పూర్తి చేశామని, దశలవారీగా మిగతా పనుల న్నింటినీ కూడా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక మంలో తహసీల్దార్ గౌతమ్ కుమార్ , బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బద్దం భాస్కర్ రెడ్డి , బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్ రెడ్డి, డివిజన్ కార్యదర్శి కోకొండ జగన్, గడ్డం రవికుమార్ ,గరిక సుధాకర్, అబ్బో భాయ్, అశోక్ చారి,బలరాం, రామానుజన్, ముద్దం శ్రీనివాస్, రవీందర్ గౌడ్, రామచందర్, బాలేందర్, యాదగిరి, పోచయ్య, సం తోష్, ఫోటో బాలు, శ్యామ్, రహమాన్ పాల్గొన్నారు.



మజ్దూర్ కిసాన్ ర్యాలీలో పాల్గొన్న నాగోల్ నాయకులు

నవతెలంగాణ-నాగోల్

ఢిల్లీలో బుధవారం జరిగిన మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాగోల్ డివిజన్ నాయకులు సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బి.వి. రాఘవులుతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. సంఘం రంగారెడ్డి జిల్లా కోశాధికారి జి.చైతన్య, నాగోల్ డివిజన్ కమిటీ కోశాధికారి ఎండీ లతీఫ్,కార్యదర్శి ఎల్. శంకర్, డి.రవి,ఉపాధ్యక్షులు వి.సైదులు లు పాల్గొన్నారు.

వనస్థలిపురం సీఐను కలిసిన క్రిస్టియన్ మైనార్టీ సభ్యులు



నవతెలంగాణ- వనస్థలిపురం

వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సీఐ జలంధర్ రెడ్డిని క్రిస్టియన్ మైనార్టీ సభ్యులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి బొకేతో ఘనంగా సత్కరించారు. ఈ నెల 8న జీసస్ ర్యాలీ సందర్భంగా వారు పోలీసుల అనుమతిని కోరారు. క్రిస్టియన్ మైనార్టీ సభ్యుడు బ్రదర్ జనాథన్, న్యూటన్, చిట్టిబాబు, అశోక్, మోసెస్, సిమియాన్ ప్రదీప్ తదితరులె పాల్గొన్నారు.

ప్రేమ విఫలమై మతిస్థిమితం కోల్పోయిన యువకుడు..!

- చేయూతనిచ్చిన మాతృదేవోభవ అనాధాశ్రమం వ్యవస్థాపకులు గట్టు గిరి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మతిస్థిమితం కోల్పోయిన ఓ యువకుడు పెరిగిన జుట్టు, గడ్డంతో మాసిన బట్టలతో దుర్భరమైన స్థితిలో అర్ధాకలితో అలమటిస్తూ మీర్‌పేట్ ప్రాంతంలో రోడ్డుపై దిక్కుతోచని స్థితిలో తిరుగుతుండగా మాతదేవోభవ ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి ఆ యువకుడిని చేరదీ శారు. బుధ వారం ఆయన మాట్లాడుతూ స్థానికులు ఇచ్చిన సమాచా రంతో ఆశ్రమ బృందం అక్కడికి వెళ్లి అతని బాగోగులను గురించి యువకుడితో మాట్లాడి ఆశ్రమానికి తీసుకరావడం జరిగిందన్నారు. ఆ యువకుడి పేరు అర్జున్ అని తెలిపారు. అతను లవ్ ఫెయిల్యూర్ అని.. ప్రేయసిని మర్చిపోలేక మద్యానికి బానిసై చివరికి ఇలా తయ్యార య్యాడని తెలిపా రు. అతని మానసికస్థితి బాగలేదని గమనించి వెంటనే మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో ఆశ్రయం కల్పించడం జరిగిందన్నారు. గట్టు గిరి ఆ యువకుడికి పెరిగిన జుట్టు, గడ్డాన్ని కత్తిరించి శుభ్రంగా స్నానం చేయించి కొత్త బట్టలను అందించారు. త్వరలోనే ఎర్రగడ్డ మానసిక వైద్యశాలలో ఆ యువకుడికి చికిత్స అందించి మాములు స్థితికి తీసుకువచ్చి కుటుంబసభ్యులు ఉంటే వారి వివరాలను కనుక్కొని వారి చెంతకు చేరుస్తామని గట్టు గిరి తెలిపారు.

చలివేంద్రం ప్రారంభించిన చైర్ పర్సన్



నవతెలంగాణ-తుర్కయాంజల్

తుర్కయాంజల్ మున్సిపాల్టీ కూడలిలో కాంగ్రెస్ మున్సిపాల్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని బుధవారం మున్సిపాల్టీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి ప్రారంభించారు. కౌన్సిలర్ కుంట ఉదయ శ్రీగోపాల్ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్, జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు బచ్చిగళ్ల రమేష్ ,బి.ఎస్.పి మున్సిపల్ అధ్యక్షులు వద్దిగళ్ళ బాబు, నాయకులు భాస్కర్ రావు, గుడ్ల అర్జున్, మేతరి కుమార్, ఎరుకలి రవి, శ్యామ్, రాజు, గుండ నర్సింహ, మధునూరి కుమార్, వస్పరి రమేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

'సాంస్కృతిక కళా కేంద్రం త్యాగరాయ గాన సభ'

నవతెలంగాణ-కల్చరల్



ఏ ప్రాంతం నుంచి వచ్చిన కళాకారులకు అయినా వారి ప్రదర్శ నలకు అనువైన వేదిక శ్రీ త్యాగరాయ గాన సభ అని రాష్ట్ర శాసనసభ తొలి సభాపతి ఎస్.మధుసూదనాచారి అన్నారు. గాన సభ సాంస్కృతిక కళా కేంద్రం రూపొందటం లో కళా కుటుంబం కృషి అభినందనీయని ఆయన పేర్కొన్నారు. శ్రీ త్యాగరాయ గాన సభ లోని కళా దీక్షితులు కళా వేదిక పై గాన సభ నిర్వహణ లో జరుగుతున్న గాన సభ పూర్వ అధ్యక్షుడు కళా దీక్షితులు జయంతి సందర్భంగా సౌత్ ఇండియన్ కల్చరల్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ కొమ్ము వెంకట రమణకు దీక్షితులు స్మారక పురస్కార ప్రదానోత్సవం జరిగింది.ముఖ్య అతిథిగా మధుసూదనాచారి పాల్గొని పురస్కారం బహుకరించి మాట్లాడారు. వెంకట రమణ శాస్త్రీయ కళలను ప్రోత్సా హిస్తున్నారని అభినందించారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించి మాట్లాడుతూ తమ తండ్రి కళా సుబ్బారావు సోదరుడు కళా దీక్షితులు గాన సభ అభివృద్ధికి చేసిన కృషిని వివరిస్తూ వారి బాటలో అధ్యక్షునిగా నడుస్తున్నానని తెలిపారు. వేదిక పై జర్నలిస్ శంకర నారాయణ, శ్రీనివాస్ గుప్తా, చిక్క రామ దాసు పాల్గొన్నారు. అనంతరం తులసి శిష్య బృందం కూచిపూడి నాట్య అంశాలు నర్తించారు

పొంగిపొర్లుతున్న డ్రయినేజీ



- ఇబ్బందుల్లో స్థానికులు, వాహనదారులు

నవతెలంగాణ-సంతోష్ నగర్

వర్షాలు లేకున్నా డ్రయినేజీ మ్యాన్ హోళ్లు పొంగిపొర్లుతున్నాయి. ఐ ఎస్ సదన్ డివిజన్ ధోబి ఘట్ పెట్రోల్ బంక్ తుల్జా భవాని వైన్స్ వద్ద, చంపాపేట్ డివిజన్ పరిధిలోని కాలనీలో, సంతోష్ నగర్ డివిజన్ పరిధిలోని భాష్యం హై స్కూల్ వద్ద, శ్రీశైలం రహదారిలో చెరువును తలపించేలా మురికినీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. ఆ దారి గుండా ప్రతినిత్యం చిన్నా, చితక, భారీ వాహనాలు సైతం వందల సంఖ్యలో తిరుగుతుంటాయి. కాగా మురికినీటి కంపు, దుర్వాసన వెదజల్లు తోంది. దీంతో వాహనదారులు, పరిసరాల వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతీ 15 రోజులకోసారి ఇలాంటి సమస్యలు ఎదురవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు అంటున్నారు. ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా శాశ్వత పరిష్కారం చూపకుండా కంటి తుడుపు చర్యగా తాత్కాలిక మరమ్మతులు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న డ్రయినేజీ నీరు దిగువకు వెళ్లేందుకు సరిపడా డ్రయినేజీ పైపులైన్ లేకపోవడం వల్లే ఈ సమస్య ఉత్పన్నమవుతుందని స్థానికులు అంటున్నారు. భాష్యం హై స్కూల్ పరిధిలోని ఎలక్ట్రికల్ పైపు నూతనంగా నిర్మించడం.. ఎక్కడ పడితే అక్కడ డ్రయినేజీ పైపులను డామేజ్ చేయడం వల్ల ఇలా జరుగుతుందని పలువురు చెబుతున్నారు. మరమ్మత్తు చేయకుండా రోడ్డు నిండా దుర్గంధంతో వ్యాపారస్తులు విద్యార్థులు వాణిజ్య సంస్థల వారు, మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య సంవత్సరాలుగా ఎదుర్కొంటున్నా ఎందుకు శాశ్వత పరిష్కారం కనుగొనలేకపోతున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా దీనికి శాశ్వత పరిష్కారం చూపి, డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలని ఆయా కాలనీలవాసులు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులను కోరుతున్నారు.

మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి
- పలు ప్రాంతాల్లో ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



మీర్‌పేట్

నవతెలంగాణ-మీర్‌పేట్

మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం నాయకులు, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మీర్ పేట్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పలు రాజకీయం పార్టీల, ప్రజాసంఘాల నాయకులు పూలమా లలు వేసి నివాళులర్పించారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, బహుజన ఐక్యవేదిక అధ్యక్షులు పాండుగౌడ్, కేవీపీఎస్ అధ్యక్షుడు దాసరి బాబు, రాజలిం గం, బిక్షపతి, రజక సంఘం అధ్యక్షుడు బాల్ రాజ్, కార్పొ రేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నేతలు తదితరులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నాగోల్ : కుల రహిత సమాజం కోసం జీవితాంతం



నాగోల్

కృషి చేసిన నేత జగ్జీవన్ రామ్ అని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ విభాగం అధ్యక్షులు, జాతీయ కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు.ఎల్.బి.నగర్ చౌరస్తాలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి వారు పూలమాల వేసి నివాళ్లర్పించారు. రామ్ కోటి, వెంకట్ గౌడ్, లోకేష్, శ్రీనివాస్, కౌశిక్, దళిత నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హయత్‌నగర్ : బీఎన్ రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ వద్ద ఉన్న బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. ఈ



హయత్‌నగర్

సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ రెడ్డి,బీజేపీ అర్బన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, టీపీసీసీ కార్యదర్శి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి , పల్లె గణేష్ గౌడ్, ఎండీ జానీమియా , ఆడాల రమేష్, పోచబోయిన జగదీష్ యాద వ్, తూర్పాటి చిరంజీవి, గాలెయ్య , సరస్వతి , సిలిమర్తి శేఖర్, మల్లెపాక యాదగిరి, పల్లె గణేష్ గౌడ్ , శ్యామల యాదగిరి, ఉపేందర యాదవ్ తదితరులున్నారు.

దళిత బహుజన సంఘాల నాయకులు పారంద స్వామి,ఎర్ర రవీందర్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతిని హయత్ నగర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిం



హయత్‌నగర్

చారు. కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి,టీపీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్,మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్ రెడ్డి,గజ్జి శ్రీనివాస్ యాదవ్,బండారి భాస్కర్, రమేష్,దప్పు నాగేష్,లచ్చు మల్ల వెంకన్న,కడారి పెంటయ్య దళిత నాయకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్ : ఎల్బీనగర్‌లో జయంతి సందర్భంగా విగ్రహానికి కాంగ్రెస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జి మల్ రెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రాం రెడ్డి మాట్లాడుతూ రాజకీయ వేత్త, దళిత తొలి ఉప ప్రధాని బాబు డా.బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. పేద దళిత కుటుంబంలో పుట్టి



ఎల్బీనగర్

దళితుల హక్కుల సాధనకు అవిరామ కృషిచేసిన సంఘసం స్కర్త అన్నారు. పదవి వచ్చిన అతి కొద్ది కాలంలో అక్రమంగా సంపాదిస్తూ కోట్లకు పడగలు ఎత్తుతున్న నాయకులు నేటి సమాజం లో ఉన్నారన్నారు. 50 సంవత్సరాలు రాజకీయ జీవితంలో ఉండి ఉప ప్రధానిగా పనిచేసిన కూడా ఎలాంటి ఆస్తిని కూడబెట్టుకొని ఉన్నతమైన వ్యక్తి డా.బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి, రమేష్ నాయక్, మంజుల రెడ్డి, సురేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, జానీ బాబా, కిరణ్, యాదగిరి, భాను తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్ జయంతి చైతన్యపురి అంబేద్కర్ నగర్ లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించి వారికి నివాళు లర్పించారు. ముఖ్యఅతిథిగా కేవీపీఎస్ నాయకులు గంధం మనోహర్ హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కేవీపీఎస్ సరూర్‌నగర్ సర్కిల్ కార్యదర్శి ఎం కృష్ణ, సీఐటీయూ కన్వీనర్ ఎం వీరయ్య, మత్స్యకారుల సంఘం నాయకులు సిహెచ్ వెంకన్న , చెన్నారం మల్లేష్ ,అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఎల్బీనగర్

వనస్థలిపురం : బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ చౌరస్తాలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్‌ల చౌక్ వద్ద నిర్వహించిన జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొని వారి విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి ముడుపు సందీప్ రెడ్డి, ఉపాధ్యక్షులు



వనస్థలిపురం

విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు జగన్మోహన్, రాజు, శేఖర్, పవన్ రెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సరూర్ నగర్ : దేశంలోని సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత బాబు జగ్జీవన్ రామ్ అని



సరూర్‌నగర్

కామన్ మ్యాన్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ ఫౌండర్ ప్రెసిడెం ట్ సంఘటి ప్రసాద్ అన్నారు. ఆర్కె పురంలోని బాబు జగ్జీవన్ రావు భవనంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎర్రన్న, ఖలీల్, అశోక్ గౌడ్, శాంతిరాజ్, పుట్ట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు బీఆర్ఎస్ మహేశ్వ రం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అరవింద శర్మ మాట్లాడుతూ కుల రహిత సమాజం కోసం తన జీవితాంతం కృషి చేసిన బడుగు బలహీన వర్గాల నేత అని అన్నారు. షాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ నెంటూరి రవీందర్ రెడ్డి, బేర బాలకిషన్, కొండ్ర శ్రీనివాస్, బీరెల్లి



సరూర్‌నగర్

వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామాచారి, ఎస్కే మహమ్మద్, శేఖర్ ,మాధవి తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ : బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డిలు పాల్గొని ఆయన చిత్ర పటానికి పూల



బడంగ్‌పేట్

మాలలు వేసి నివాళులర్పించారు. కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జల్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎస్ వసంత ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎమ్మార్పీ ఎస్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. మున్సిపల్ కమిషనర్ వసంత, 16వ వార్డు కౌన్సిలర్ యాదగిరి, ఎమ్మార్పీఎస్ నాయకులు శివకుమార్, దానయ్య, వినోద్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

హస్తినాపురం : కార్పొరేటర్ బి సుజాతా నాయక్, బి.ఆర్.ఎస్ హస్తినాపురం డివిజన్ అధ్యక్షుడు అందోజ్ సత్యం చారి, మాజీ కార్పొరేటర్ ఆర్.పద్మ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలను



హస్తినాపురం

ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ సీని యర్ నాయకులు జి. చంద్రశేఖర్ రెడ్డి, రామ్ చందర్ నాయ క్, సాల్వచారి, శ్రీ రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నాగోల్ : బీజేపీ నాగోల్ డివిజన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఎస్సీ మోర్చా డివిజన్ అధ్యక్షులు మైనం రాజేశ్వరి అధ్యక్షతన ఘనంగా నిర్వహిం చారు. బీజేపీ నాగోల్ డివిజన్ సీనియర్ నాయకులు చింతల



నాగోల్

సురేందర్ నాథ్ యాదవ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దం బాలకృష్ణ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-అంబర్‌పేట

నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న డ్రయినేజీ వ్యవస్థ మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తున్నానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బుధవారం అంబర్‌పేట డివిజన్ పటేల్‌నగర్ చిలుకమ్మ గల్లీలో రూ.14 లక్షలతో నూతనంగా వేయనున్న డ్రయినేజీ నిర్మాణ పనులను ఎమ్మెల్యే అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబర్ పేట డివిజన్‌లో అవసరమైన ప్రతి చోటా నూతన డ్రయినేజీ లైన్లు ఏర్పాటు చేస్తున్నామనీ, స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ అప్పటి జనాభాకు అనుగుణంగా ఉన్న డ్రైనేజీ పైప్ లైన్ తో ఇప్పటి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతుండడంతో తీవ్రంగా సమస్య ఉన్న చోట నూతన డ్రైనేజీ లైన్లు ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాటర్‌వర్క్స్ ఇన్‌స్పెక్టర్ రమేష్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశ స్వాతంత్ర సమరయోధుడు, సమతా వాది, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 116వ జయంతి వేడుకలను దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జి.రఘుమా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి ఘటించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. అనునిత్యం దళితసమాజ అభివృద్ధి కోసం గొప్ప సేవాలందించారన్నారు. సంస్కరణ శీలిగా దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి వుండే గొప్ప దార్శినికుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు టి.శ్రీనివాస్, కె.రాములు, మదన్ మోహన్ రావు, ఎస్.స్వామి రెడ్డి, జి.గోపాల్ కె.సాయి బాబా, మురళీకృష్ణ, జాయింట్ సెక్రెటరీ ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

ఖైదీల విడుదలకు ఎంపీజే కృషి

నవతెలంగాణ-హైదరాబాద్



జకాత్ విరాళాలతో జరిమానా చెల్లించలేని పేద ఖైదీల విడుదలకు ఎంపీజే ఆర్థిక సాయం చేసి విడుదలకు కృషి చేస్తుందని ఆ సంస్థ స్టేట్ ప్రెసిడెంట్ అబ్దుల్ అజీజ్ అన్నారు. శిక్షా కాలం ముగిసినప్పటికీ జరిమానా చెల్లించలేక జైలులోనే మగ్గుతున్న పేద ఖైదీల విడుదలకు ఎంపీజే కొన్నేండ్లుగా ఆర్థికసాయం చేస్తోందని చెప్పారు. రమజాన్ నెలను పురస్కరించుకుని సంపన్న ముస్లింలు తమ జకాత్ దానాలను ఎంపీజేకి అందించి పేద ఖైదీల విముక్తికి సాయపడాలని కోరారు. జీవితఖైదు అనుభవిస్తున్న ఎన్నో కుటుంబాలు ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయనీ, అలాంటి కుటుంబాలకు ఉపాధి కల్పించడం, వారి పిల్లల చదువులకు ఆర్థికంగా చేయూత నందిస్తున్నామని అజీజ్ వెల్లడించారు.



రాంనగర్ కార్పొరేటర్ ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-ముషీరాబాద్

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్ట్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఆ పార్టీకి చెందిన రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ కె.రవి చారిని ముషీరాబాద్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా రవి చారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-ఓయూ



ఓయూలో విద్యార్థి నాయకుల ఆధ్వర్యంలో గురువారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అరెస్టుకు నిరసనగ ముఖ్య మంత్రి దిష్టి బొమ్మను దహనం చేశారు. ప్రజాస్వామ్య యుతంగా 30 లక్షల మంది నిరుద్యోగుల పక్షాన కొట్లాడుతున్న బండి సంజయ్‌ను అరెస్ట్ చేయడాన్ని విద్యార్థి నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా డా.దరువు ఎల్లన్న మట్లాడుతూ కేసీఆర్ నియంత పాలనకు చరమ గీతం పాడుతామన్నారు. ఎలాంటి నోటీసుల్లేకుండా బండి సంజయ్‌ని అరెస్ట్ చేయడం, ఇంటిపై అర్ధరాత్రి దాడి చేయడం, కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేయడం ఏ చట్టం ప్రకారం జరుగుతుందో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అన్ని పేపర్ లీకేజీ లకు మీరే కారణమైతే ప్రశ్నించే గొంతులను అరెస్ట్ చేయడం కేసీఆర్ నియంత పాలనకు నిదర్శనం అన్నారు. పరీక్షలను కుడా సరిగా నిర్వహించడం చేతగాని ప్రభుత్వంను ఇంటికి పంపే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుల్లారావు యాదవ్, గద్దల అంజి బాబు, నెహ్రూ నాయక్, జాక్ నాయకులు రుద్రవరం లింగస్వామి మాదిగ, మేడి రమణ, రాసా వెంకట్ ముదిరాజ్, ఆంజనేయులు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను అవమానపర్చిన కేసీఆర్ సర్కార్



- దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్‌ను అవమానించి, నిమ్న జాతుల కమ్యూనిల్ అవార్డును ధ్వంసం చేసి మానవ హక్కులను కాలరాసిన గాంధీ కాంగ్రెస్ వారసుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ప్రపంచ మేధావి, పీడిత ప్రజల మానవ హక్కుల పితామహుడు బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్-14తో కలిపి కేసీఆర్ సర్కార్ ఉత్సవాల కమిటీని ఏర్పాటు చేయడం అంబేద్కర్‌ను అవమానించినట్లేనని దళిత బహుజన పార్టీ (డిబిపి) జాతీయ అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ ఆరోపించారు. బుధవారం హిమాయత్‌నగర్ లో పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమ్న జాతుల పౌరహక్కుల కోసం శ్రమిస్తున్న అంబేద్కర్ న్యాయకత్వాన్ని దెబ్బతీయడానికి బీహార్ రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ దళిత నాయకుడు బాబు జాగ్జీవన్ రామ్‌ను తెర మీదకు ఆనాటి కాంగ్రెస్ నాయకత్వం తీసుకొచ్చిందన్నారు. కేంద్ర కేబినెట్‌లో పలుమార్లు కేంద్ర మంత్రి, ఉప ప్రధాని పదవులు జగ్జీవన్ రామ్ కు అప్పనంగా కట్టబెట్టారని ఆరోపించారు. అంబేద్కర్ స్థాయిని దెబ్బతీసి కేవలం దళిత నాయకుడుగా ముద్ర వేసి కుట్ర పూరితంగా కాంగ్రెస్ గాంధీ జపం చేసిన జాగ్జీవన్ రామ్ జయంతితో ముడిపెట్టి అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీని ఈ మనువాద పాలకులు ఏర్పాటు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఐక్యరాజ్య సమితి (యుఎన్ఓ) చేత విశ్వ విజ్ఞానవంతుడిగా గుర్తుంపు పొందడమే కాకుండా ఆధునిక భారతవని నిర్మాణం కోసం ప్రధానంగా దేశంలోని మెజార్టీ ప్రజలు నిమ్న జాతుల మానవహక్కుల కోసం అంబేద్కర్ తన మొత్తం కుటుంబాన్ని త్యాగం చేశారని గుర్తు చేశారు. అలాంటి త్యాగ యోధుడు అంబేద్కర్ స్థాయిని తగ్గించి ఆర్యజాతి మనువాద పాలకులకు, గాంధీ కాంగ్రెస్ కు జీవితాంతం జపం చేసిన జాగ్జీవన్ రామ్ తో సమానం చేసి చూడటం అంబేద్కర్ కు ద్రోహం చేయడమేనని ఆరోపించారు. అంబేద్కర్ జయంతిని ఏ నాయకుడితోనూ కలపకుండా ఆయన జయంతి దినోత్సవాలను గౌరవంగా, ఘనంగా నిర్వహించాలని సీఎం కేసీఆర్, వైఎస్.జగన్ సర్కార్‌లను తమ పార్టీ డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిలివేరీ వసంత రావు, ప్రధాన కార్యదర్శి బీరం సతీష్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మద్దెల ప్రవీణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పరి సుబ్బారావు, ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ అడ్వకేట్స్ ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుల రాజలింగం, జాతీయ ప్రజాస్వామిక లౌకిక కూటమి కార్యదర్శి, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్పిఐ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ ఎఫ్సిఐ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సి.యాదగిరి, పార్టీ ఇతర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ ప్రభుత్వ కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ.. ఢిల్లీ ధర్నాలో పాల్గొన్న హైదరాబాద్ సౌత్ జిల్లా సీఐటీయూ కమిటీ నాయకులు, తదితరులు.
నవతెలంగాణ-హైదరాబాద్

ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

- అడ్డుకుని హాస్పిటల్‌కు తరలించిన పోలీసులు

నవతెలంగాణ-ముషీరాబాద్

నేడు జరిగే హనుమాన్ జయంతి ఊరేగింపు ఉత్సవాలకు పోలీసులు డీజేకు పర్మిషన్ లేదనడంతో డీజేను నమ్ముకుని జీవిస్తున్న ఓ వ్యక్తి బుధవారం మనస్థాపానికి గురై ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో తన వెంట తెచ్చుకున్న డీజిల్‌ను ఒంటిపై పోసుకుని నిప్పంటించుకోవడానికి ప్రయత్నించగా అక్కడే ఉన్న పోలీసులు అడ్డుకుని గాంధీ హాస్పిటల్‌కు తరలించారు.

మూడు దశాబ్దాలుగా మాకు అన్యాయం

- ఈస్ట్ సిటీ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్

నవతెలంగాణ-బంజారాహిల్స్



మూడు దశాబ్దాలుగా తమకు అన్యాయం జరుగుతుందనీ, న్యాయం చేయాలని ప్రభుత్వానికి ఈస్ట్ సిటీ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. మూడు దశాబ్దాల క్రితం భువనగిరి జిల్లా బీబీ నగర్‌లో ఒక ప్రముఖ రియల్టర్ యాజమాన్యంలో ఈస్ట్ సిటీ పేరుతో 2వేల ఎకరాల్లో నిర్మాణాలు చేపట్టారనీ, అందులో ప్లాట్ల కోసం తాము 1989, 90లలో 300 మంది డిఫెన్స్‌లో పని చేస్తూ డిపాజిట్లు చెల్లించామన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈస్ట్ సిటీ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గణపతి మాట్లాడారు. అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెబితే తాము నమ్మకంతో ప్లాట్లు తీసుకున్నామనీ, ఇప్పటికి మూడు దశబ్దాలు గడుస్తున్నా సదరు రియల్టర్ ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదన్నారు. కొంతమంది పేరుపై ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయినా ఆ స్థలాలు ఎక్కడ ఉన్నాయో తెలియలేని పరిస్థితిలో ఉన్నామన్నారు. తమ ప్లాట్లు తమకు అప్పగించి, తమ స్థలాల్లో నిర్మాణం చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు రవి గోలి, సూర్య నారాయణ, మాజీ బ్రిగేడియర్ కెఎస్.రావు, చంద్రశేఖర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-అంబర్‌పేట

అరుణ్ ప్రజా సేవా సదన్ చైర్మన్ గంధ మల్ల ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రేమనగర్ గ్రీన్ ల్యాండ్ హెూటల్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని అంబర్ పేట ఇన్‌స్పెక్టర్ అశోక్ ప్రారంభించి మాట్లాడారు. వేసవి దాహాన్ని తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు భిక్షపతి, పులి నారాయణ, బీరప్ప, రమేష్, శేఖర్ జక్కయ్య, నరసింహ, ఆయిలి శ్రీను, యాదమ్మ శీను బాబు రావు, తదితరులు పాల్గొన్నారు.





ప్రజాస్వామ్యంలో ఉన్నామా..? రాచరిక పాలనలో ఉన్నామా..?

నవతెలంగాణ-బంజారాహిల్స్

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కి ఎలాంటి నోటీస్, సమాచారం లేకుండా పోలీసులు అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడంతో ఖైరతాబాద్ నియోజకవర్గంలోనీ జూబ్లీహిల్స్ డివిజన్లో ఆ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు గోవర్ధన్ రాజ్ ఆధ్వర్యంలో ఫిలింనగర్ మహనీయుల విగ్రహాల వద్ద నిరసన దీక్ష చేస్తున్న బీజేపీ నాయకులను అడ్డుకుని అక్రమంగా అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వారిని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.



రంగారెడ్డి డిస్ట్రిక్ కోర్టులో ఎగ్జిట్ మెంబర్‌గా బాగ్ అంబర్ పేట డివిజన్‌కు చెందిన వి.దీప్తి నాగేందర్ అడ్వకేట్ గెలుపొందారు. **నవతెలంగాణ-అంబర్‌పేట**


'విజయవాడ కనకదుర్గ ఆలయ చైర్మెన్‌కు శుభాకాంక్షలు'



నవతెలంగాణ-హయత్ నగర్

విజయవాడ కనక దుర్గ గుడి చైర్మెన్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కర్నాటి రాంబాబు ను బుధవారం ఆయన నివాసంలో బీఆర్ఎస్ హయత్ నగర్ నాయకులు భాస్కర్ సాగర్,సాయి ముదిరాజ్ తదితరులు కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు.

'నేడు హనుమాన్ శోభా యాత్రను విజయవంతం చేయండి'



నవతెలంగాణ-హయత్ నగర్

ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం జరిగే హనుమాన్ శోభ యాత్ర ను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మన్సూరాబాద్ డివిజన్ సీనియర్ నాయకులు కొసనం వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం నుంచి కర్మాన్ ఘాట్ ఆంజనేయ స్వామి ఆలయం వరకు భారీ ర్యాలీ ఉంటుందని, ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రాం జయంతి







నవతెలంగాణ - నాచారం



నేరేడ్ మెట్ చౌరస్తా వద్ద బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసిన వైయస్సార్సీపి సిద్దిపేట జిల్లా అధ్య క్షుడు తడక జగదీశ్వర్ గుప్తా

నవతెలంగాణ - నేరేడ్‌మెట్



జగ్జీవన్ రామ్‌కు నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు దేవ భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ -ఎల్బీనగర్

కాస్త చల్లబడ్డ నగరం

- మరో రెండు రోజులు హైదరాబాద్‌లో వర్షాలు..!



నవతెలంగాణ-సిటీబ్యూరో

గత కొద్దిరోజులుగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఎండలు దంచికొడుతున్నాయి. ఏప్రిల్ మొదటివారంలోనే 40.2 డిగ్రీల వరకు (కొన్ని చోట్ల) భానుడు భగభగమన్నాడు. అయితే బుధవారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారింది. బుధవారం ఉదయం నుంచి ఎండ దంచికొట్టింది. మధ్యాహ్నం 3 గంటల నుంచి ఆకాశం మేఘావృతమై ఉంది. సాయంత్రం నగరవ్యాప్తంగా పలుచోట్ల ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, అమీర్‌పేట్, ఎస్ఆర్‌నగర్, ఎర్రగడ్డ, మూసాపేట్, నాంపల్లి, లక్డీకాపూల్, దిల్‌సుఖ్‌నగర్, సికింద్రాబాద్, వీఎస్‌టీతోపాటు పలుప్రాంతాలల్లో వర్షం కురియడంతో ఆయా ప్రాంతాలల్లో రోడ్లు జలమయ మయ్యాయి. దాంతో వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఇదిలావుండగా శుక్రవారం వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్‌లోని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. సాయంత్రం, రాత్రి వేళల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవ కాశం ఉందని తెలిపింది. రెండు రోజుల పాటు పగటి పూట 36 నుంచి 37 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమో దు అయ్యే అవకాశం ఉందని తెలిపారు. వర్షాల నేపథ్యంలో వాతావరణ శాఖ నగరానికి ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

అన్ని రంగాల్లో అభివృద్ది కేసీఆర్‌తోనే సాధ్యం

- ఎమ్మెల్యే బలాల



నవతెలంగాణ-సంతోష్ నగర్

అన్ని రంగాల్లో అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. నియోజకవర్గం లోని సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు అభివృద్ధి సంక్షేమ పథకా లను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అభిమానులు సిబ్బంది ఎంఐఎం ఆక్టివ్ సభ్యులు యువకులు పెద్దలు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

కమిషనర్‌కు కలెక్టర్ ఆదేశాలు..

నవతెలంగాణ-బడంగ్ పేట్



బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్ గూడలో సమస్య పరిష్కరించాలన్న మంత్రి పి.సబిత ఇంద్రా రెడ్డి ఆదేశం మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్ స్పందించారు. ఈ మేరకు కలెక్టర్ ఆమోదించి సంతకం చేసిన పత్రాని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డికి 24వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి, బీఆర్ఎస్ స్థానిక అధ్యక్షులు రామిడి రాంరెడ్డిలు అందజేశారు. వారు మాట్లాడుతూ అల్మాస్ గూడలో గ్రీన్ జోన్ పరిధిలో దాదాపు 2000 వేల కుటుంబాలు,8 కాలనీలలో ఉన్న ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఇటీవల స్థానిక కార్పొరేటర్లు రామిడి కవిత రాంరెడ్డి,ఏనుగు రాంరెడ్డి, సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డిలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారన్నారు. దాంతో సమస్య పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌ను మంత్రి ఆదేశించారన్నారు. స్పందించిన కలెక్టర్.. బడంగ్‌పేట్ కమిషనర్‌ను సమగ్ర నివేదిక అందజేయాలని ఆదేశించడం జరిగిందన్నారు.

ఎమ్మెల్యే ముందు చూపుతోనే డివిజన్ అభివృద్ది

నవతెలంగాణ - హస్తినాపురం



డివిజన్ అభివృద్ధికి అహర్నిశలు పాటు పడుతున్న ఎమ్మెల్యేకు ఆయా కాలనీల ప్రతినిధులు ధన్యవాదాలు

హస్తినాపురం డివిజన్ అభివృద్ధి కి నిధులు కేటాయి స్తూ పలు రంగాలలో అభివృద్ధి పథంలో నిలుపుతున్న స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సేవలు వెల కట్టలేని వని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భూపేష్ గుప్త నగర్, కాలనీ అధ్యక్షుడు నాగగోని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం ఓ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేకు గతంలో విన్నవించిన సమస్యల పరిష్కారానికి వారి క్యాంప్ కార్యాల యం లో ఏర్పాటు చేసిన సమావేశంలో నిధుల మంజూరు విషయం వెల్లడించారని తెలిపారు. నందనవనంలో రూ 90 లక్షలతో అభివృద్ధి పనుల కోసం, భీమ నగర్ సీసీ రోడ్లు, శ్రీ రమణ కాలనీ రోడ్ల నిర్మాణానికి, భుపేష్ గుప్త నగర్ కాలనీ కమిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూ రయాయ్యని తెలిపారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు డేరంగుల కృష్ణ, సంగిపేట నరేష్, భీమ్ లాల్ నాయక్, ఆదిలక్ష్మి, అనిత తదితరులు ఉన్నారు.

జగ్జీవన్‌రామ్‌కు నివాళ్లు

నవతెలంగాణ-సరూర్ నగర్



జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆర్కేపురం డివిజన్ అధ్యక్షులు పెండ్యాల నగేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. నాయకులు సాజిద్, కొండ్ర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సిద్దగోని వెంకటేష్ గౌడ్, మహిళా అధ్యక్షులు ఊర్మిళ రెడ్డి, మురళీధర్ రెడ్డి, యాదవ రెడ్డి, జగిని రమేష్, దుబ్బాక శేఖర్, ఎల్లన్న, జాహేద్, జగన్,శ్రీరాములు, దేవేందర్,శంకర్ నాయక్,వబ్బు శ్రీనివాస్, వేణు,బాలు నాయక్, కౌసల్య, యాదమ్మ, శేఖర్, రూపేష్,పాల్గొన్నారు.

'పేపర్ లీకేజీ కుట్ర బండి సంజయ్‌దే'

నవతెలంగాణ-హైదరాబాద్



పదో తరగతి పేపర్ లీకేజ్ వ్యవహారంలో బండి సంజయ్ ప్రధాన అనుచరుడు ప్రశాం త్ సూత్రధారి అనిమాజీ కార్పొరే టర్ గంధం జోత్స్న నాగేశ్వరావు అన్నారు. బుధవా రం రామాంతపూర్ ప్రధాన రహదారిపై వారి ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర అధ్య క్షులు బండి సంజయ్ దిష్టి బొమ్మ దహనం చేశారు. అనంతరం వారు మాట్లా డుతూ.. రాష్ట్రంలో పేపర్ల లీక్‌ల వెనుక బీజేపీ కుట్ర తేటతెల్లమైందన్నారు. వీళ్ల రాజకీయం కోసం యువత భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, కొప్పు నర్సింగ్ రావు, శ్రీనివాస్ రెడ్డి, ,తుట్ నరసింహ, ఏలే రమేష్, ప్రశాంత్ గౌడ్,సురం శంకర్,బోసాని పవన్, రత్నం, దినేష్, రాజు, లడ్డు, సాజన్, మల్లేష్, ఉమేష్, హరి పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల నిరసనలు



నవతెలంగాణ-వనస్థలిపురం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా బీజేపీ నాయకులు వనస్థలిపురం, బి.యన్.రెడ్డి డివిజన్‌లలో నిరసనలు తెలిపారు. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ సీఐ జలంధర్ రెడ్డి నేతృత్వంలో కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి బందాన్ని ముందుగానే అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలిం చారు. అయితే ఎఫ్‌సీఐ కాలనీ కూడలిలో కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మని దగ్ధం చేయటంతో కొంతమేరకు ఉద్రిక్తత చోటు చేసుకుంది. అనంతరం బీజేపీ నాయకులను పోలీసులు వనస్థలిపురం పోలీస్ స్టేషన్ కి తరలిం చారు. అరెస్ట్ అయిన వారిలో బీజేపీ నాయకులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, నూతి శ్రీనివాస్ చిన్న యాదవ్, వాసు, చైతన్య, నరేష్, భార్గవ్ తదితరులు ఉన్నారు,

బండి సంజయ్ అరెస్టుకు నిరసన తెలిపేందుకు బయలుదేరిన కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ని పోలీ సులు ముందస్తు అరెస్టు చేసి వనస్థలిపురం పోలీస్




స్టేషన్‌కు తరలించారు లచ్చిరెడ్డి తో పాటు పార్టీ ప్రధాన కార్యదర్శి ముదువు సందీప్ రెడ్డి, ఉపాధ్యక్షులు మెట్టుపల్లి సంతోష్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు పవన్ రెడ్డి తదితరులు అరెస్ట్ అయ్యారు.

నాగోల్ : బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా నాగోల్ డివిజన్‌లో బీజేపీ డివిజన్ సీనియర్ నాయ



కులు చింతల సురేంద్రనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసి ప్రభు త్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసనకు వచ్చేస్తున్న కార్యకర్తలను ఎల్బీనగర్ పోలీసులు వచ్చి అరెస్టు చేసి ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



బడంగ్‌పేట్ : బండి సంజయ్ ని అక్రమంగా అరెస్టు చేయటం అప్రజాస్వామికమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. అరెస్టు వారెంట్ చూపించకుండా అర్ధరాత్రి అరెస్టు చేయటం ఏంటని ప్రశ్నిం చారు. టెన్త్ ప్రశ్నాపత్రాలు లీక్ అయితే ప్రభుత్వాన్ని, విద్యాశాఖను ప్రశ్నించకుండా ఎవరిని అడగాలన్నారు.

'పరీక్షల లీకుల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే అక్రమ అరెస్టులు'

నవతెలంగాణ-మీర్ పేట్



పరీక్ష పేపర్ల లీకుల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే అక్రమ అరెస్టులు చేస్తున్నారని బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా మీర్ పేట్ చౌరస్తా, బాలాపూర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. బీజేపీ నాయకులను మీర్ పేట్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసమర్ధ ప్రభుత్వం పరీక్షల నిర్వహణ సక్రమంగా చేయలేక లీకులపై ప్రశ్నిస్తున్న నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం మూర్ఖత్వమని అన్నారు. పార్టీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, కార్పొరేటర్లు కరుణానిధి, భిక్షపతి చారి, నీలా రవి నాయక్, చెవ్వ శ్రవణ్, ముఖేష్ యాదవ్, మద్ది రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు లేని డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి

ప్రభుత్వ విప్, మేడ్చల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, సుభాష్‌నగర్ 130 డివిజన్‌ను సమస్యలు లేని డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్, మేడ్చల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప, తెలుగుతల్లి నగర్‌కు చెందిన ప్రజలు ఇటీవల డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్, ఇండ్ల పట్టాలు తదితర సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్‌తో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్సీ రాజీవ్ గృహకల్ప, తెలుగుతల్లి నగర్‌లో బుధవారం స్థానిక కార్పొరేటర్ హేమలత సురేష్‌రెడ్డితో కలిసి పాదయాత్రగా పర్యటించారు. ఈ కార్యక్రమంలో మాజీ సురేష్ రెడ్డి, కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మహమ్మద్ రఫీ, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, డివిజన్ పార్టీ ప్రధాన కార్యదర్శి శివాజీ, మహిళా అధ్యక్షురాలు మంగ, ప్రధాన కార్యదర్శి పద్మావతి, యూత్ అధ్యక్షులు జహంగీర్, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యుత్ లో వోల్టేజ్ సమస్యలు పరిష్కారానికి కృషి

కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-నాచారం
మల్లాపూర్ డివిజన్ పరిధి లోని గోకుల్ నగర్‌లో విద్యుత్ లో ఓల్డ్ సమస్య నమస్కారం కోసం నూతన ట్రాన్స్ఫార్మర్‌ని ఏర్పాటు చేసినట్లు కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం విద్యుత్ అధికారులతో కలిసి నూతన ట్రాన్స్ఫార్మర్‌ని ప్రారంభించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ లో వోల్టేజ్ సమస్యను తన దృష్టికి తీసుకురావడంతో వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి లో వోల్టేజ్ సమస్య పరిష్కారం కోసం నూతన ట్రాన్స్ఫార్మర్ ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడుతూ ప్రజలలో ఒకడిగా ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. గోకుల్ నగర్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, మల్లాపూర్ సబ్ స్టేషన్ ఏఈ కిష్టకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ కిష్ట, గోకుల్ నగర్ కాలనీ వాసులు మల్కయ్య, శివరాం ప్రసాద్, రాజు, ఎస్వీఎన్ రెడ్డి, కృష్ణారెడ్డి, జయరాజ్, సునీల్, పాల్గొన్నారు.

హనుమాన్ శోభా యాత్ర జయప్రదం చేయాలి

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
హిందూవాహిని ఆధ్వర్యంలో గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వ హించ తలపెట్టిన హనుమాన్ శోభా యాత్రను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. జగద్గిరిగుట్ట హనుమాన్ ఆలయం నుండి ప్రారంభమయ్యే ఈ శోభా యాత్ర శ్రీనివాస్ నగర్, చంద్రగిరినగర్, రోడా మేస్త్రి నగర్, షాపూర్‌నగర్, చింతల్ మీదుగా ఐడీపీఎల్ వరకు సాగుతుందని తెలిపారు. గత ఏడాది నిర్వహించిన విధంగానే ఈ సంవత్సరం కూడా శాంతియుత వాతారణంలో హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ప్రతి ఇంటి నుండి ఒకరు తరలి వచ్చి శోభా యాత్రలో పాల్గొని హిందూ ఐకమత్యాన్ని చాటాలని పిలుపునిచ్చారు .

జాగ్జీవన్ రామ్‌కు నివాళులర్పించిన వెంగళ్‌రావు



నవతెలంగాణ - కూకట్‌పల్లి
స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్త, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయతి సందర్భంగా కూకట్‌పల్లి వై జంక్షన్ మరియు ముసాపేట్ గుడ్‌షెడ్‌లోని బాబు జగ్జీవాన్‌రామ్‌కు కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్, టీపీసీ డెలిగేట్ సభ్యులు గొట్టిముక్కల వెంగళరావు నివాళులర్పించారు.

బాబుజగ్జీవన్ రామ్ స్ఫూర్తితో..

మనువాదం, ఆర్ఎస్ఎస్, బీజేపీలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
దేశ తొలి దళిత ఉప ప్రధాని, స్వతంత్ర సమరయోధులు బాబు జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని బుధవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి షిర్డీహిల్స్, బుద్ధ విహార్‌లోని విగ్రహానికి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ. ఉమా మహేష్ దళిత సంఘ సభ్యులతో కలిసి పులమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు మనువాదంకు వ్యతిరేకంగా మాట్లాడితే నేడు ఆర్ఎస్ఎస్, బీజేపీలు మనువాదాన్ని అమలులోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుందని కావున వాటి ఎత్తుగడలను తిప్పికొట్టి సమసమాజ స్థాపన కోసం పోరాడాలని అన్నారు. ప్రజలను అంటరాని వారిగా, వెనుకబడిన వారిగా విడదీసి ఊరికి బయటకు, చదువుకు, ఉద్యోగాలకు దూరంగా ఉంచి అగ్రకులాల వారికి సేవచెయ్యాలని మనువాదం చెప్పిందని ఆ మనువాదాన్ని మా రాజ్యాంగం అని ఆర్ఎస్ఎస్, బీజేపీ చెపుతుందని వెనుకబడిన, దళిత వర్గాల ప్రజలు బీజేపీ మోసపూరిత వాగ్దానాలకు మోసపోకుండా రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పి అంబేద్కర్, జగ్జీవన్‌రామ్‌లు కలలు కన్న సమ సమాజ నిర్మాణం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.హరి నాథ్, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వెంకటేశ్, చంద్రయ్య, సామేల్, ముసలయ్య, దళిత నాయకులు యాకయ్య, సీనియర్ జర్నలిస్ట్ డప్పు రామస్వామి, సీపీఐ నాయకులు శ్రీనివాస్, ఇమామ్, బాబు, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పునర్నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

కార్పొరేట్ వైద్య సేవలు మరింత అందుబాటులోకి తెస్తాం

ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్
అల్వాల్ సర్కిల్ ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు మరింత అందుబాటులోకి తీసుకుని రావడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పునర్నిర్మాణం చేపడుతున్నట్లు మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తెలిపారు. 1 కోటి 52లక్షల రూపాయల అంచనా వ్యయంతో అల్వాల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పునర్నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే, డివిజన్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా వైద్యాధికారులు పుట్ల శ్రీనివాస్, ఆనంద్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఎంతో పురాతనమైన ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తొలగించి, దాని స్థానంలో ఒక కార్పొరేట్ ఆస్పత్రి లాగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. ఈ పనులను సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలని ఎమ్మెల్యే, అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా పురాతన బిల్డింగు స్థల దాత మాణిక్యరావును ఎమ్మెల్యే తో పాటు వైద్యాధికారులు శాలువా తో ఘనంగా సత్కరించారు. తదనంతరం కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి ప్రసన్నకుమారి, సిబ్బంది, స్థానిక నాయకులు డివిజన్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్, కవిత, సూర్య కిరణ్, నాగేశ్వరరావు, రాజ నరసింహారెడ్డి, బలవంత రెడ్డి, చంద్రశేఖర్, ప్రవీణ్, మధు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు పరమేష్‌కు ఎంపీపీ రజితరాజమల్లారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు



నవతెలంగాణ- మేడ్చల్
భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ మేడ్చల్ మండల అధ్యక్షుడు పరమేష్ జన్మ దినం సందర్భంగా బుధ వారం ఎంపీపీ వీర్లపల్లి రజిత రాజమలా ్లరెడ్డి, మాజీ సర్పంచ్ రాజ మల్లారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీర్లపల్లి భాగ్యరెడ్డిలు వారిని శాలువా కప్పి సన్మానించి కేక్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న పరమేష్ భవిష్యత్తులో మరెంతో ఉన్నంతగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, శ్రీనివాస్, రమేష్, చిన్న, వినోద్, బాబా వాసిమ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

జుబైర్‌ను అరెస్ట్ చేయాలి - రేష్మకు న్యాయం చేయాలి

మహిళ రక్షక పోరాట మండలి అధ్యక్షురాలు డప్పు సునీత



నవతెలంగాణ-కంటోన్మెంట్
రేష్మను బెదిరిస్తున్న జుబేర్ అరెస్ట్ చేయాలని మహిళ రక్షక పోరాట మండలి అధ్యక్షురాలు డప్పు సునీత పోలీసు ఉన్నతాధి కారులను కోరారు. బుధవారం నాడు ఆమె తిరుమలగిరి లాల్ బజార్‌లోని బాధితురాలు రేష్మతో కలిసి ఆమెకి మద్దతుగా మీడియాతో మాట్లాడారు. బాధితురాలు రేష్మ మరిది నుండి ప్రాణహాని ఉందని ఆమె చెప్పారు రక్షణ కల్పించాలని న్యాయం జరిగేలా చూడాలని డప్పు సునీత డిమాండ్ చేశారు. తనను హింసిస్తున్న తన మరిదిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, జీడిమెట్ల డివిజన్ పరిధిలోని జీడిమెట్ల చౌరస్తాలో బుధవారం తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్‌ని అక్రమ అరెస్టుకు నిరసనగా జీడిమెట్ల చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహారెడ్డి. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, జీడిమెట్ల 132 డివిజన్ అధ్యక్షులు పులి బలరాం, నార్ల కంటి దుర్గయ్య , ప్రతాప్ సాయిలు, ప్రభాకర్ రెడ్డి, రాజు వేముల, రమేష్, బి చౌదరి ,అరవింద్, శ్రీకాంత్ రెడ్డి, సతీష్ ,వెంకు వర్మ, శ్రావణ్ ,మహేష్ ,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుషాయిగూడ అరుంధతి వెల్ఫేర్ అసోసియేషన్, అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో ...



నవతెలంగాణ-కాప్రా
బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పోరాడిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి కొనియాడారు. కుషాయిగూడ అరుంధతి వెల్ఫేర్ అసోసియేషన్, అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కుషాయిగూడ బస్ స్టాండ్‌లో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 115వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మండల తహశీల్దార్ గౌతమ్ కుమార్, చర్లపల్లి మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్పాల్ రెడ్డి, సారా అనిల్ ముదిరాజ్, పాండాల శివ కుమార్‌గౌడ్, చల్ల ప్రభాకర్, రహమాన్, శివకుమార్, కిట్టు, అరుంధతి అంబేద్కర్ సంఘాల నాయకులు సత్యనారాయణ, వెంకటేష్, చంద్రమౌళి, దినేష్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ..

ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ వారి సహకారంతో కుషాయిగూడ మార్కెట్ వద్ద గల బాబు జగ్జీవన్‌రామ్, బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహల దగ్గర సమతా పక్షోత్సవాలు ప్రారంభ సూచికంగా బాబు జగజీవన్ రామ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ప్రారంభ సూచికగా బాబు జగజీవన్‌రామ్ విగ్రహానికి గొడుగు యాదగిరిరావు, రహీం, కోమటి రవి పూల మాలలు వేశారు. సీహెచ్ నాగేశ్వరరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ప్రముఖ సామాజిక ఉద్యమ నాయకులు రహీం, కోమటి రవి దశరథ్ సిహెచ్ నాగేశ్వరావు, యాదగిరి, వెంకటసుబ్బయ్య, నాగయ్య శ్రీమన్నారాయణ, సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. స్ఫూర్తి గ్రూపు బాధ్యులు రుక్కయ్య వందన సమర్పణ చేశారు. సభ్యులందరూ బాబు జగజీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాలకు పూలు అర్పించి నివాళి అందజేశారు. సభలో జి.శివరామకృష్ణ, బాలరాజు, దేవేందర్, మురారి తదితరులు పాల్గొన్నారు.

భూదేవి నగర్‌లో ఘనంగా ...

నవతెలంగాణ- నేరేడ్‌మెట్
డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 115 వ జయంతిని పురస్కరించుకుని బుధవారం వెంకటాపురం డివిజన్ పరిధిలోని భూదేవి నగర్ లో కార్పొరేటర్ సబితా అనిల్ కిశోర్ ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

